తరంగాలు

రిపోర్టర్లు కావలెను

అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న ' తరంగాలు ' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.

సంప్రదించండి...

94949 23460



ఎడిటర్ : గద్దం నాగరాజు

RNI . TELTEL / 2022 / 83463

జాతీయ దిన పత్రిక

# తరంగాలు

Tharangalu Daily News Paper

ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్

శుక్రవారం

29 మార్చి 2024

సంపుటి : 01

సంచిక : 300

పేజీలు : 8

వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa

Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna




## బీఆర్ఎస్ కు అగ్ని పరీక్ష

- కెసిఆర్‌ను వెటడుతున్న కేసులు
- రాజకీయంగా కోలుకోలేని స్థితిలో పార్టీ
- పార్లమెంట్ ఎన్నికల్లో విజయం సాధిస్తేనే మనుగడ

తరంగాలు-హైదరాబాద్,

అధికారం కోల్పోవడంతో కెసిఆర్ వెంట నడిచిన వారు ఒక్కొక్కరే వీడిపోతున్నారు. కెసిఆర్‌తో ఇంతకాలం ఉన్న బంధాన్ని వారు కేవలం అధికారంతో మాత్రమే ముడి పెట్టుకున్నట్లు తెలుస్తోంది. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో ఒక్కసీటు అయినా గెల్చుకుంటేనే బిఆర్ఎస్‌కు ప్రాణం ఉంటుంది. ఈ క్రమంలో తెలంగాణ సీఎం కేసీఆర్ వ్యక్తిగతంగా, రాజకీయంగా తీవ్రమైన సవాళ్లను ఎదుర్కొంటున్నారు. ఆయనకు అన్ని దారులు మూసుకుపోయాయన్న ప్రచారం సాగుతోంది. దీనికితోడు అవినీతి, అక్రమాల కేసుల, ఫోన్ -మిగతా 2 లో

## చంద్రబాబుకు ఓటేస్తే పదేళ్లు వెనక్కి

- నారావారి పాలన రాకుండా సిద్ధపడండి
- జిత్తులమారి చంద్రబాబు మాటలు నమ్మొద్దు
- మోసాల బాబుకు ఇవే చివరి ఎన్నికలు కావాలి
- నంద్యాల మేమంతా సిద్ధం సభలో జగన్ పిలుపు



తరంగాలు-నంద్యాల,

నారా వారి పాలన రాకుండా చేసేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. చంద్రబాబుకు ఓటేస్తే పదేళ్లు వెనక్కిపోతాం అని హెచ్చరించారు. జిత్తులమారి చంద్రబాబును ఓడించేందుకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. మేమంతా సిద్ధం బస్సు యాత్రలో భాగంగా నంద్యాల బహిరంగ సభలో ఆయన ప్రసంగిస్తూ.. గతంలో చంద్రబాబు, అబద్దాలు, మోసాలు చూశాం. బాబు కూటమిని ఓడించేందుకు మీరంతా సిద్ధమా?. చంద్రబాబు జిత్తులమారి, పొత్తులమారి.. నరకాసురుడు, రావణుడు, దుర్యోధనుడు కలిశారంటూ దుయ్యబట్టారు. చంద్రబాబుకు ఓటేస్తే పదేళ్లు వెనక్కిపోతాం. ఎవరి పాలనలో మంచి జరిగిందో మీరే -మిగతా 2 లో




## బిల్‌గేట్స్‌తో ప్రధాని భేటీ

తరంగాలు-న్యూఢిల్లీ, :

ఒకరేమో ప్రపంచ టెక్ దిగ్గజం మైక్రోసాఫ్ట్ అధినేత బిల్‌గేట్స్.. మరొకరకు భారత దేశాన్ని డిజిటల్ ఇండియాగా తీర్చిదిద్దుతున్న నాయకుడు ప్రధాని నరేంద్ర మోదీ. వీరిద్దరి మధ్య జరిగే సంభాషణ ఎంతో ఆసక్తికరంగా ఉంటుంది కదూ! తాజాగా ఈ అద్భుత సంఘటనకు ఢిల్లీ వేదికగా మారింది. ఇటీవల భారత పర్యటనలో భాగంగా ఢిల్లీ వచ్చిన బిల్‌గేట్స్ ప్రధాని నరేంద్ర మోదీని కలిశారు. ఈ సందర్భంగా వీరిద్దరి మధ్య అంశాలపై చర్చ సాగింది. మోదీ, -మిగతా 2 లో

## కేజ్రీవాల్‌కు మరో నాలుగు రోజుల కస్టడి

- ఏప్రిల్1న కోర్టు ముందు ప్రవేశ పెట్టాలని ఆదేశం
- దేశం ముందు ఆప్‌ను దోషిగా నిలబెట్టే ప్రయత్నం
- ఇదంతా రాజకీయ కుట్ర అన్న కేజ్రీవాల్



తరంగాలు-న్యూఢిల్లీ

దిల్లీ మద్యం విధానం కేసులో అరెస్టయిన ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ఈడీ కస్టడీని దిల్లీ న్యాయస్థానం మరో నాలుగు రోజుల పాటు పొడిగించింది. ఏప్రిల్ 1వరకు ఆయన్ను ఈడీ కస్టడీకి అప్పగిస్తూ నిర్ణయం వెల్లడించింది. గతంలో విధించిన ఏడు రోజుల కస్టడీ గురువారంతో ముగియడంతో ఈడీ అధికారులు ఆయన్ను రౌస్ అవెన్యూ కోర్టు ప్రత్యేక జడ్జి కావేరి బవేజా ఎదుట హాజరుపరిచారు. మద్యం కేసులో కేజ్రీవాల్‌ను ఇంకా విచారించేందుకు మరో ఏడు రోజుల పాటు -మిగతా 2 లో

## పరిశ్రమలొస్తేనే ఉపాధి అవకాశాలు

- త్వరలో సెగ్మెంట్‌కు సిమెంట్ ఫ్యాక్టరీ
- కొడంగల్ భూముల ధరకు కోకాపేటంత పెరగాలె
- పట్టాభూములకు మాదిరిగా అసైన్డ్ ల్యాండ్స్ కూ పరిహారం
- అద్దమోలె మెరువాలె.. ఆదర్శంగా నిలువాలె
- ముఖ్య నేతల సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి



తరంగాలు-కొడంగల్

కొడంగల్ మరో కోకాపేట కావాలన్నదే తన లక్ష్యమని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఆదర్శంగా కొడంగల్‌ను తీర్చిదిద్దుతానని ప్రకటించారు. అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా జరగాలంటే రైతులు భూములు ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డి కోరారు. మహబూబ్ నగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎక్స్ అఫీషియో మెంబర్ హోదాలో కొడంగల్ లో ఆయన ఓటు హక్కు వినియోగించుకున్నారు. అనంతరం ముఖ్యనేతలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. -మిగతా 2 లో


## రాజకీయ ఒత్తిడితో న్యాయవ్యవస్థకు ముప్పు

- న్యాయవ్యవస్థను దెబ్బతీసేందుకు ప్రయత్నాలు
- రాజకీయ ప్రయోజనాలకై న్యాయ వ్యవస్థ పై ఒత్తిడి
- సీజేఐకి సంచలన లేఖ రాసిన 600 మంది న్యాయవాదులు



తరంగాలు-న్యూఢిల్లీ,

సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి డీవై చంద్రచూడ్ కు దాదాపు 600 మంది ప్రముఖ న్యాయవాదులు సంచలన లేఖ రాశారు. తమను కొందరు వ్యక్తులు ఒత్తిళ్లకు గురి చేసేందుకు ప్రయత్నిస్తున్నారని ఆ లేఖలో పేర్కొన్నారు. రాజకీయ ప్రయోజనాల కోసం తమపైన న్యాయ వ్యవస్థ పైనా ఒత్తిడి తెచ్చేందుకు వారు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. దేశంలో ఎంతో శ్రేష్ఠమైన న్యాయవ్యవస్థను దెబ్బతీసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని సీనియర్ న్యాయవాది హరీశ్ సాల్వే, బార్ కౌన్సిల్ ఆఫ్ -మిగతా 2 లో



## ముగిసిన మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ ఉపఎన్నిక పోలింగ్

-ఓటేసిన సిఎం రేవంత్..ఎమ్మెల్యే బండ్ల


-99.86 శాతం ఓటింగ్ నమోదు

-2న కౌంటిగ్..అదేరోజు ఫలితం వెల్లడి

తరంగాలు-మహబుబ్ నగర్

మహబుబ్ నగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఉపఎన్నికకు పోలింగ్ పక్రియ పూర్తయింది. ఉదయం 8 గంటలకు ప్రారంభమైన పోలింగ్ సాయంత్రం 4 గంటల వరకూ జరగింది. . ఈ ఎన్నికల్లో 99.86 శాతం ఓటింగ్ నమోదైంది. మొత్తం1439 మందికి గానూ 1437 మంది స్థానిక ప్రజాప్రతినిధులు -మిగతా 2 లో

## ఫోన్ ట్యాపింగ్‌లో తవ్వేకొద్దీ అక్రమాలు



తెలంగాణలో పెను సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో తవ్వే కొద్దీ సంచలన విషయాలు బయటికొస్తున్నాయి. ఇందులో ప్రధానంగా నాటి బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ తన అధికారం నిలుపు కోవడంతో పాటు..విపక్ష పార్టీలను సర్వనాశనం చేయడం..బ్లాక్ మెయిల్ రాజకీయాలకు పాల్పడడం, వ్యాపారుల వద్ద డబ్బులు లాగడం వంటి అనేక అక్రమాలకు పాల్పడ్డట్లుగా విచారణలో బయటపడుతోంది. ప్రాంతీయ పార్టీలు ఎంతగా అధికార దుర్వినియోగానికి పాల్పడుతాయనడానికి కెసిఆర్ ప్రభుత్వ ఫోన్ ట్యాపింగ్ పెద్ద ఉదాహరణ. అందుకే వరుసగా రెండోసారి విజయం సాధించారు. మూడోసారి కూడా విజయం తప్పదన్న ధీమాలో ఉన్నా లెక్క తప్పింది. ఇప్పుడు నాటి అక్రమాలు -మిగతా 7 లో

# బిఆర్ఎస్ కు అగ్ని పరీక్ష

(మొదటి తరువాయి)

ట్యాపింగ్ కేసుల ఉచ్చు తగులుకునే అవకాశాలు మెండుగా ఉన్నాయి. అయితే పార్లమెంటులో విజయంతో మళ్లీ సర్దుకునే అవకాశం ఉంటుంది. కేసీఆర్ కూడా ఇప్పుడు అలాంటి అవకాశం కోసం ఎదురు చూస్తున్నారు. ఈ ఎన్నికల్లో ఆయన స్వీప్ చేయకున్నా నాలుగైదు సీట్లు తెచ్చుకుని గట్టి ప్రభావం చూపించగలిగితే రాజకీయంగా నిలబడతారు. లేకుంటే రాజకీయ సునామిలో కొట్టుకుపోతారు. సెంబ్లీ ఎన్నికల్లో ఓటమిపాలై అధికారం కోల్పోయిన భారత రాష్ట్ర సమితి అగ్నిపరీక్షను ఎదుర్కొంటున్నది. పదేండ్లు రాష్ట్రాన్నిఏకచత్రాధిపత్యంతో పాలించిన కేసీఆర్ తన రాజకీయ జీవితంలో ఎన్నడూ లేనంత ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి నుంచి కోలుకోకముందే లోక్‌సభ ఎన్నికలు పార్టీ మనుగడకే సవాల్ విసురుతున్న పరిస్థితి కనిపిస్తున్నది. లోక్‌సభ ఎన్నికల్లో గణనీయ ఫలితాలు సాధించని పక్షంలో పార్టీ ఉనికి ప్రశ్నార్థకమయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. దశాబ్దంన్నర పాటు తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అలుపెరుగని పోరాటం చేయడంలో కేసీఆర్, నాటి టీఆరెస్ పాత్ర తక్కువేమీ కాదు. రాష్ట్రం సిద్ధించిన అనంతరం అప్రతిహతంగా రెండు పర్యాయాలు అధికారంలో ఉన్నది. మూడోసారి అనూహ్యంగా పరాజయం పాలయ్యారు. తీవ్రమైన ఓటమి నుంచి ఆ పార్టీ కోలుకోకముందే నాలుగు నెలల స్వల్పకాలంలోనే పార్లమెంట్ ఎన్నికలు ముంచుకురావడం సవాల్‌గా మారింది. కేసీఆర్ కుమార్తె కల్వకుంట్ల కవిత ఢిల్లీ లిక్కర్ పాలసీ కుంభకోణంలో ఇరుక్కోవడం ఎన్నికల ముందు ఎజెండా కాగా, ఎన్నికల తర్వాత రాద్ధాంతంగా



మారింది. తాజాగా కవిత అరెస్టు, జైలు ఆ పార్టీని మరింత ఇబ్బందుల్లోకి నెట్టాయి. మరో వైపు ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం మెడకుచుట్టుకుంటోంది. ఇలాంటి ఇబ్బందికరమైన వాతావరణం నెలకొననగా గోరుచుట్టుపై రోకటిపోటులా పార్టీ నుంచి భారీ స్థాయిలో నాయకులు, కార్యకర్తలు వలసపోవడం ఇబ్బందిగా మారింది. అటు బీజేపీ, ఇటు కాంగ్రెస్ పార్టీలకు పెద్ద సంఖ్యలో సాగుతున్న వలసలు గులాబీ నాయకత్వానికి కంటి మీద కునుకులేకుండా చేస్తున్నాయి. ఎన్నికల ఫలితాలు వెలువడగానే బీఆరెస్ ఎమ్మెల్యేలుగా గెలిచిన మాజీ మంత్రి కడియం, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డితో పాటు పలువురు నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వం కూలిపోతోందని జోస్యాలు చెప్పడం ప్రారంభించారు. ఇప్పుడు ఆ మాటలే బీఆరెస్‌కు ఇబ్బందిగా మారాయి. నైతికత అంశాన్ని పక్కకుపెడితే తమ ప్రభుత్వ రక్షణకు ఫిరాయింపులను ప్రోత్సహించక తప్పలేదంటూ గేట్లు ఎత్తుతున్నట్లు ప్రకటించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి.. ఎమ్మెల్యే దానం నాగేందర్‌ను కాంగ్రెస్‌లో చేర్చుకున్నారు. తాజాగా నాగేందర్‌ను సికింద్రాబాద్ ఎంపీ అభ్యర్థిగా ప్రకటించడం రాజకీయ కలవరానికి దారితీసింది. పలువురు సిట్టింగ్ ఎంపీలు కూడా పార్టీని వీడారు. అటు బీజేపీ, ఇటు కాంగ్రెస్ పార్టీలో చేరిపోయారు. . మెజార్టీ సిట్టింగ్ ఎంపీలు రెండు పార్టీల్లోకి జంప్ అయ్యారు. ఇలాంటి పరిస్థితుల్లో కేసీఆర్ పోరాటం చేస్తున్నారు. 17 ఎంపీ స్థానాలకుగానూ ముగ్గురు సిట్టింగులకు బీఆరెస్ అధినేత అవకాశం కల్పించారు. ఖమ్మం, మహబూబాబాద్, మహబూబ్‌నగర్ స్థానాలు సిట్టింగ్‌లకు ఇచ్చారు. కరీంనగర్ సీటు గత ఎన్నికల్లో పోటీచేసిన బీ వినోద్ కుమార్‌కు అభ్యర్థికి కేటాయించారు. ఇక మిగిలిన 13 స్థానాలు కొత్తవారిని బరిలో దింపారు. ఎంపీ టికెట్ కోసం పార్టీలో కనీస పోటీ లేదని పార్టీ వర్గాల్లోనే చర్చించుకోవడం గమనార్హం. ఓడిపోయే స్థానానికి పోటీ ఎందుకనే అభిప్రాయంతో పలువురు నేతలు ఉన్నారన్న చర్చలూ నడిచాయి. వలసలను నివారించేందుకు బుజ్జగింపులు చేసినా ప్రయోజనం లేకుండా పోతోంది. చేవెళ్ల టికెట్ రంజిత్ రెడ్డికి బీఆరెస్ ముందుగా డిక్లేర్ చేసినప్పటికీ ఆ పార్టీని కాదంటూ అధికార కాంగ్రెస్‌లో చేరిపోయి ఆ పార్టీ నుంచి పోటీకి సిద్ధమయ్యారు. వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే అరూరి రమేశ్ పార్టీ మారుతున్నారని తెలిసి ఆయనను బలవంతంగా కేసీఆర్ దగ్గరికి తీసుకెళ్ళి బుజ్జగించినా.. ఆ తర్వాత బీజేపీలో చేరిపోయారు. ఆ పార్టీ వరంగల్ ఎంపీ అభ్యర్థిగా మారిపోయారు. తనకు ప్రజాభిమానం ఇంకా మెండుగా ఉందని నిరూపించుకుంటే కొంతకాలం రాజకీయంగా నిలబడతారు. కానీ అక్రమాలు, ఆర్థిక కేసులు మాత్రం వదలవని గుర్తించాలి.

# ముగిసిన మహబుబ్ నగర్ ఎమ్మెల్సీ ఉపఎన్నిక పోలింగ్

(మొదటి తరువాయి)

హక్కునువినియోగించుకున్నారు. నాగర్‌కర్నూలు, నారాయణపేట కేంద్రాల్లో ఇద్దరు మాత్రమే ఓటు హక్కును వినియోగించుకోలేదు. మొత్తం 10 పోలింగ్ కేంద్రాలకు గానూ 8 కేంద్రాల్లో 100 శాతం ఓటింగ్ నమోదైంది.కొడంగల్ ఎంపీడీవో కార్యాలయంలో సీఎం రేవంత్ రెడ్డి ఎక్స్ అఫిషియో ఓటువినియోగించుకున్నారు. ఎమ్మెల్సీ ఉపఎన్నికల్లో ఆయన ఓటు వేశారు. స్థానిక సంస్థల కోటా ఎన్నికలో మొత్తం 1439 మందికి ఓటు హక్కు ఉంది. ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, పురపాలక కౌన్సిలర్లు ఓటు హక్కును వినియోగించుకున్నారు. 1439 మంది ఓటర్లలో 900 మంది గతంలో బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులే. కానీ.. వీరిలో చాలా మంది ఇప్పటికే హస్తం గూటికి చేరారు. ఇంకొందరు కాంగ్రెస్ కు టచ్ లో ఉన్నట్లు సమాచారం. దీంతో కాంగ్రెస్ కు క్రాస్ ఓటింగ్ జరుగుతుందని అంచనా వేశారు. 1439 మంది ఓటర్లలో 888 మంది ఎంపీటీసీలు, 83 మంది జడ్పీటీసీలు, 449 మంది కౌన్సిలర్లు 14 మంది ఎమ్మెల్యేలు ఇద్దరు ఎంపీలు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఆయా జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు పోలింగ్ పక్రియను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు. ఎమ్మెల్సీ ఉప ఎన్నికకై ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 10 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. పోలింగ్ కేంద్రాల దగ్గర 144 సెక్షన్ అమలు చేశారు. ఓటర్లను రెండు ప్రధాన పార్టీలు క్యాంపులకు తీసుకెళ్లాయి. ఇతర పార్టీలు ప్రలోభ పెట్టకుండా జాగ్రత్తలు



తీసుకున్నాయి. అయితే కాంగ్రెస్ పార్టీ వ్యూహాత్మకంగా వ్యవహరించడంతో బీఆర్?స్ క్యాంపులకు వెళ్లిన వాళ్లు కూడా పెద్దగా లేరనన అభిప్రాయం వినిపిస్తోంది. అందుకే విజయంపై కాంగ్రెస్ పార్టీ ధీమాగా ఉంది. అధికార కాంగ్రెస్ నుంచి.. టిటిడి బోర్డు మాజీ మెంబర్ జీవన్ రెడ్డి బరిలో ఉండగా.. బీఆర్ఎస్ తరఫున జడ్పీ మాజీ చైర్మన్ నవీన్ కుమార్ రెడ్డి, ఇండిపెండెంట్ గా సుదర్శన్ గౌడ్ పోటీ పడుతున్నారు. ఎలాగైనా సిట్టింగ్ ఎమ్మెల్సీ స్థానాన్ని కాపాడుకోవాలని బీఆర్ఎస్ తపన పడుతుండగా.. అధికార కాంగ్రెస్ ఆ స్థానాన్ని చేజిక్కించుకోవాలని ప్రయత్నాలు చేసింది. ఏ పార్టీ వ్యూహాలు ఫలిస్తాయో చూడాలి. ఏప్రిల్ 2న ఉపఎన్నిక ఫలితం వెలువడనుంది. పూర్తి స్థాయిలో బలం ఉన్నా.. ఈ ఎమ్మెల్సీ ఎన్నికలో ఓడిపోతే బీఆర్ఎస్ పార్టీకి మరో షాక్ తగిలినట్లవుతుంది. ఉపఎన్నికలో మహబూబ్ నగర్ శాసన మండలి స్థానానికి గురువారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. మధ్యాహ్నం వరకు దాదాపు 60 శాతం మంది తమ ఓటును వినియోగించుకున్నారు. పదవీరీత్యా కొడంగల్ ఎంఎల్ఏగా ముఖ్యమంత్రి ఎం. రేవంత్ రెడ్డి తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఇది ఆయన స్వంత నియోజకవర్గం కూడా. ఎంఎల్సి కసిరెడ్డి నారాయణ రెడ్డి రాజీనామా చేయడంతో ఈ ఉపఎన్నిక చోటుచేసుకుంది. ఆయన ఇదివరలో కల్వకుర్తి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి గెలిచారు. ఓట్ల లెక్కింపు ఏప్రిల్ 2న జరుగనున్నది. ఉప ఎన్నికల సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి తన ఓటు హక్కును జడ్ పి కార్యాలయం సమావేశం మందిరంలో వినియోగించుకున్నారు. గద్వాల జిల్లా పోలింగ్ కేంద్రంలో ఆయన తన ఓటును వినియోగించుకున్నారు. ఎమ్మెల్యే వెంటనే ప్రజాప్రతినిధులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన మున్సిపల్ చైర్మన్ బి.ఎస్ కేశవ్, జెడ్పి చైర్ పర్సన్ సరిత తిరుపతయ్య, కౌన్సిలర్లు, ఎంపిటిసిలు గద్వాల జిల్లా కేంద్రంలో ఎమ్మెల్సీ ఉప ఎన్నికలలో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

# పరిశ్రమలొస్తేనే ఉపాధి అవకాశాలు

(మొదటి తరువాయి)



కోకాపేటలో ఎకరం వంద కోట్లకు ఎందుకు పలికిందంటే అక్కడ అభివృద్ధి జరిగినందునే అన్నారు. కొడంగల్ లో భూముల ధరలు కూడా కోకాపేటంత పెరగాలని కోరుకుంటున్నట్టు చెప్పారు. ఇందులో భాగంగానే అభివృద్ధికి బాటలు వేస్తున్నామని, కొడంగల్ ను అద్దమోలె మెరిపిద్దామని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. రాష్ట్రంలో ఆదర్శ నియోజకవర్గంగా కొడంగల్ ను నిలుపుదామని అన్నారు. పట్టా భూములకు ఎంత పరిహారం ఇస్తామో.. అసైన్డ్ ల్యాండ్స్ కు కూడా అంతే ఇస్తామని, ఈ విషయాన్ని తాను అధికారులకు చెప్పినట్టు సీఎం తెలిపారు. కొడంగల్ లో అభివృద్ధి జరగకపోవడంతోనే ప్రజలు తాండూరు, రాయిచూర్, పరిగి, హైదరాబాద్, మహబూబ్ నగర్ కు పోతునారని, ఇక్కడ అభివృద్ధి చేసుకుంటే ఆ పట్టణాల వాళ్లే మన దగ్గరకు వస్తారని అన్నారు. తనను కొడంగల్ ప్రజలు గుండెల్లో పెట్టుకున్నారని, తాను రాకున్నా 33 వేల ఓట్ల మెజార్టీ ఇచ్చి గెలిపించి అసెంబ్లీకి పంపారని, ముఖ్యమంత్రిని అయి వచ్చానని అన్నారు. మనకు వచ్చిన అవకాశాన్ని ఈ ప్రాంత అభివృద్ధికి వినియోగిద్దామని చెప్పారు. నారాయణపేట?కొడంగల్ ఎత్తిపోతల ద్వారా లక్ష ఎకరాలకునీళ్లు ఇచ్చుకునే ప్రయత్నం జరుగుతుందన్నారు.

# రాజకీయ ఒత్తిడితో న్యాయవ్యవస్థకు ముప్పు

(మొదటి తరువాయి)

ఇండియా చైర్మన్ మనన్ కుమార్ మిశ్రా సహా దేశంలోని దాదాపు 600 మంది న్యాయవాదులు సీజేఐ డీవై చంద్రచూడ్‌కు లేఖ రాశారు. కొందరు వ్యక్తులు పొలిటికల్ అజెండాతో తమ స్వార్థ ప్రయోజనాలు కోసమని న్యాయవ్యవస్థపై ఒత్తిడి తెచ్చి.. దాని పరువు తీయడానికి ప్రయత్నిస్తున్నారని ఆ లేఖలో వారు సీజేఐకి ఫిర్యాదు చేశారు. ఓ వర్గం న్యాయమూర్తులు తమని ప్రభావితం చేయడానికి ప్రయత్నిస్తున్నారని వారి పేర్లను ఎక్కడా వెల్లడించకుండా ఆరోపణలు చేశారు. కొందరు న్యాయవాదులు రాజకీయ నాయకులతో సన్నిహితంగా ఉంటూ వారి కేసులు వాదిస్తున్న వారి తీర్పును ప్రభావితం చేయడానికి ఒత్తిళ్లకు గురిచేస్తున్నారని వారు ఆరోపించారు. తీర్పును వారికి అనుకూలంగా మార్చుకునేందుకు వారు రకరకాల మార్గాలను అనుసరిస్తున్నారని పేర్కొన్నారు. దీంతో కొన్ని సార్లు న్యాయమైన తీర్పు వెలువడే అవకాశం ఉండదని తెలిపారు. రాజకీయ నాయకులకు సంబంధించిన కేసుల విచారించే న్యాయవాదులను వారు టార్గెట్ చేస్తున్నారని తెలిపారు. కోర్టులపై ప్రజల్లో విశ్వాసం తగ్గించేందుకు వారు తీర్పులపై తప్పుడు కథనాలను సృష్టిస్తున్నారని వెల్లడించారు. న్యాయవాదులు వారికి అనుకూలమైన తీర్పును వెల్లడించకపోతే.. వెంటనే వారు బహిరంగంగా విమర్శలు చేస్తున్నారని ఆరోపించారు.సోషల్ మీడియాలో తప్పుడు వార్తలు ప్రచారం చేసి తీర్పును, న్యాయవాదులను ప్రభావితం చేస్తున్నారని పేర్కొన్నారు. కోర్టు తీర్పును ప్రభావితం చేసే ఇటువంటి ఒత్తిళ్లను తిప్పకొట్టాలని కోరారు. న్యాయస్థానాలు కోసం నిలబడాల్సిన సమయం ఆసన్నమైందని సూచించారు. అయితే ఆ 600 మంది న్యాయవాదులు మార్చి 26న ఈ లేఖ రాసినట్లు సమాచారం.

# చంద్రబాబుకు ఓటేస్తే పదేళ్లు వెనక్కి



(మొదటి తరువాయి)

ఆలోచించండి. ఈ ఎన్నికల్లో మీ కుటుంబ భవిష్యత్ ఆధారపడి ఉంది. ఈ ఎన్నికలు మోసాల బాబుకు చివరి ఎన్నికలు కావాలి. ప్రతి గ్రామంలోనూ అభివృద్ధి, సంక్షేమం చేసి చూపించాం. ప్రతి నెలా ఒకటో తేదీనే పెన్షన్ ఇస్తున్నాం. లంచాలు, వివక్ష లేకుండా పాలన అందిస్తున్నాం. నాడు-నేడుతో ప్రభుత్వ స్కూళ్ల రుపురేఖలు మార్చాం. ప్రభుత్వ బడుల్లో ఇంగ్లీష్ మీడియాన్ని అందుబాటులోకి తెచ్చాం‘ అని సీఎం జగన్ వివరించారు. నారా వారి పాలన మళ్లీ ఒప్పుకోమని ఏపీ ప్రజలు చెబుతున్నారు. వైఎస్సార్‌సీపీ ఐదేళ్ల పాలనపై అందరితోనూ చర్చించండి. ఇటు వైపు నేను ఒక్కడ్నే..అటు వైపు బాబు, దత్తపుత్రుడు, బీజేపీ, పరోక్షంగా కాంగ్రెస్. జగన్‌ను ఎదుర్కొనేందుకు ఇంతమంది తోడేళు ఏకమయ్యారు. ఐదేళ్ల పాలనలో ఎన్నో మార్పులు తీసుకువచ్చాం. నష్టపోయిన రైతులకు ఇన్‌పుట్ సబ్సిడి అందించాం. 175కు 175 అసెంబ్లీ స్థానాలు.. 25కు 25 ఎంపీ స్థానాలు సాధించేందుకు ప్రజలు సిద్ధం. ఐదేళ్ల ఇంటింటి ప్రగతిని వచ్చే ఐదేళ్లుకూడా ముందుకు తీసుకెళ్తాం. 2 లక్షల 77వేల కోట్ల రూపాయలు నేరుగా లబ్దిదారుల ఖాతాల్లో జమ చేశాం. 80 శాతం ఉద్యోగాలు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకే ఇచ్చాం. ఈ ఎన్నికలు ప్రజల భవిష్యత్తును నిర్ణయిస్తాయి‘ అని సీఎం జగన్ పేర్కొన్నారు. చంద్రబాబు పేరు చెప్తే కరువు గుర్తుకొస్తుంది. బషీర్‌బాగ్‌లో రైతులపై కాల్పులు గుర్తుకొస్తాయి. గతంలో చంద్రబాబు రైతుల రుణమాఫీ చేస్తానన్నాడు.. చేశాడా? పొదుపు సంఘాల రుణాలు మాఫీ చేస్తానన్నాడు.. చేశాడా?. ఆడబిడ్డ పుడితే రూ.25వేల డిపాజిట్ చేస్తానన్నాడు చేశాడా?. నిరుద్యోగ భృతి ఇస్తానన్నాడు.. ఇచ్చాడా?. మూడు సెంట్ల స్థలం ఇస్తానన్నాడు.. ఇచ్చాడా?. సింగపూర్‌కు మించి అభివృద్ధి చేస్తాన్నాడు.. చేశాడా?. 3 సార్లు ముఖ్యమంత్రిగా చేసిన చంద్రబాబు ఇవన్నీ ఎందుకు చేయలేదు? మళ్లీ మరోసారి మోసం చేసేందుకు బాబు అండ్‌కో వస్తుంది. కొత్త రంగులు, కొత్త మోసాలతో బాబు మేనిఫెస్టో ఉంది. రాజకీయాల్లో విలువలు, విశ్వసనీయత ఉండాలి. చంద్రబాబు అండ్‌కో పని దోచుకోవడం, పంచుకోవడమే‘ అంటూ సీఎం జగన్ మండిపడ్డారు. 58 నెలల్లో ప్రతి ఇంటి తలుపుతట్టి సంక్షేమం అందించాం. పిల్లల చదువుల గురించి గతంలో ఎవరూ పట్టించుకోలేదు. నాడు నేడుతో ప్రభుత్వ స్కూల్స్ రూపురేఖలు మార్చాం. ప్రభుత్వ ఆసుపత్రుల రూపురేఖలు మార్చుతున్నాం. 3వేల ప్రొసీజర్స్ చేర్చి ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.25 లక్షలకు పెంచాం. రాష్ట్రంలో 10,600 విలేజ్ క్లీనిక్స్ ఏర్పాటు చేశాం. జనసంద్రంలా వచ్చిన సైన్యం సిద్ధం అంటోంది. రైతులకోసం 10,700 ఆర్బీకే కేంద్రాలు ఏర్పాటు చేశాం. చంద్రబాబు మూసేసిన డెయిరీలను తెరిపించి పాడి రైతులను ఆదుకున్నాం. పేదల గుండెల్లో నాకు చోటు దక్కింది..అదే నాకు బహుమతి. పేదల బతుకుల్లో మార్పు కోసమే నా ఆరాటం‘ అని సీఎం జగన్ పేర్కొన్నారు. చంద్రబాబు పేరు చెబితే గుర్తొచ్చే పథకం ఒక్కటీ లేదు. 2014లో చంద్రబాబు రంగురంగుల హామీల ఇచ్చారు. సూపర్ సిక్స్ అంటూ మళ్లీ కొత్త హామీలు ప్రకటిస్తున్నారు. రైతు రుణమాఫీ,డ్వాక్రా రుణమాఫీ ఒక్కరూపాయి కూడా చేయలేదు. ఆడబిడ్డ పుడితే రూ.24 వేలు ఇస్తామన్నారు..ఒక్క రూపాయి అయినా ఇచ్చారా? ప్రజలు యుద్దానికి సిద్ధం కావాల్సిన సమయం వచ్చేసింది‘ అని సీఎం జగన్ పిలుపునిచ్చారు.

# బిల్‌గేట్స్‌తో ప్రధాని భేటి

(మొదటి తరువాయి) సంబంధించిన వీడియోను విడుదల చేయనున్నారు. ఈ నేపథ్యంలో వీరిద్దరి సంభాషణకు సంబంధించిన ట్రైలర్ వీడియోను విడుదల చేశారు. పూర్తి వీడియోను శుక్రవారం రిలీజ్ చేయనున్నట్లు తెలిపారు ఈ గ్లింప్స్ చూస్తే ఇరువురి మధ్య పలు కీలక అంశాలపై చర్చ జరిగినట్లు స్పష్టమవుతోంది. ముఖ్యంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మహిళల నేతృత్వంలో అభివృద్ధి, వ్యవసాయం, ఆరోగ్యం, వాతావరణ అనుకూలతలో ఆవిష్కరణల వంటి అంశాల గురించి చర్చించారు. ఈ సందర్భంగా నరేంద్ర మోదీ భారత ప్రభుత్వం టెక్నాలజీని ప్రజలకు ఎలా చేరువ చేస్తుందన్న విషయాలను బిల్‌గేట్స్‌తో చర్చించారు. వాతావరణ మార్పులతో పాటు కరోనా, వ్యవసాయం, డిజిటల్ ఎకానమీ వంటి ఎన్నో అంశాలపై వీరిద్దరి మధ్య చర్చ జరిగింది. ఈ వీడియో ఫుల్ ఎపిసోడ్‌పై అంచనాలను పెంచేసింది. ఇదిలా ఉంటే ఈ నెల మొదటి వారంలో బిల్‌గేట్స్ భారత్‌లో పర్యటించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా గేట్స్‌తో భేటీ అయిన విషయాన్ని మోదీ ట్విట్టర్ వేదికగా పంచుకున్నారు. గేట్స్‌తో మీటింగ్ అద్భుతంగా సాగిందన్న పీఎం.. పుడమి పరిపరక్షణ, సామాన్యులకు సాధికారత వంటి అనేక అంశాలపై చర్చించినట్లు ఆ సమయంలో ట్వీట్ చేశారు.

# కేజ్రీవాల్‌కు మరో నాలుగు రోజుల కస్టడి

(మొదటి తరువాయి)



తమ కస్టడీకి అప్పగించాలని ఈడీ కోరగా.. నాలుగు రోజుల పాటు కస్టడీకి అనుమతించారు. ఏప్రిల్ 1వ తేదీన ఉదయం 11గంటలకు తమ ఎదుట హాజరు పరచాలని ఆదేశించారు. కేజ్రీవాల్‌ను విచారించే సమయంలో ఐదు రోజులు స్టేట్‌మెంట్‌లను రికార్డు చేశామని.. ఆయన దాటవేత సమాధానాలను చెబుతున్నారని ఈడీ ఆరోపించింది. డిజిటల్ పరికరాల పాస్‌వర్డ్‌లను ఆయన వెల్లడించలేదని రిమాండ్ రిపోర్టులో పేర్కొంది. అదే సమయంలో మరో ముగ్గురు వ్యక్తుల వాంగ్మూలాలను సైతం రికార్డు చేసినట్లు తెలిపింది. అంతకముందు కేజ్రీవాల్ స్వయంగా కోర్టులో తన వాదనలు వినిపించారు. ఈ కేసులో తన పేరును నలుగురు సాక్షులు మాత్రమే ప్రస్తావించారని.. ఒక సీఎంను అరెస్టు చేసేందుకు ఆ వాంగ్మూలాలే సరిపోతాయా? అని 'ఈడీ'ని ఉద్దేశించి ప్రశ్నించారు. దేశం ముందు 'ఆప్'ను ఓ అవినీతి పార్టీగా చిత్రీకరించేందుకు యత్నిస్తున్నారని ఆరోపించారు. ఈడీ విచారణను ఎదుర్కొనేందుకు తాను సిద్ధమేనని ఈ సందర్భంగా కేజ్రీవాల్ అన్నారు. మార్చి 21న కేజ్రీవాల్‌ను 'ఈడీ' అరెస్టు చేసిన విషయం తెలిసిందే. దిల్లీ మద్యం విధానం కేసు 'రాజకీయ కుట్ర' అని.. దీనికి ప్రజలే సమాధానం చెబుతారని సీఎం కేజ్రీవాల్ పేర్కొన్నారు. ఈడీ కస్టడీలో ఉన్న ఆయన్ను రౌస్ అవెన్యూ కోర్టులో నేడు హాజరుపరిచారు. కోర్టు ప్రాంగణంలోకి వెళ్తున్న సమయంలో అక్కడున్న విలేకరులతో ఆయన ఈవిధంగా వ్యాఖ్యానించారు

# పినపాక ఎమ్మెల్యే వాహనాన్ని తనిఖీ చేసిన ఎన్నికల అధికారులు



పినపాక/తరంగాలు

పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కారును గురువారం పోలీసులు, ఎన్నికల టీం అధికారులు ఏడూళ్ల బయ్యారం చెక్ పోస్ట్ వద్ద తనిఖీ చేశారు. మణుగూరు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నుంచి పినపాక మండలంకు తన వాహనంలో ఎమ్మెల్యే వస్తుండగా ఏడూళ్ల బయ్యారం క్రాస్ రోడ్డు వద్ద ఎన్నికల అధికారులు నిలిపి క్షుణ్ణంగా తనిఖీ నిర్వహించారు.పోలీసు అధికారులు, సిబ్బందికి ఎమ్మెల్యే సహకరించారు. పోలీసుల విధులకు, ఎన్నికల డ్యూటీలో ఉన్న అధికారులకు ఎటువంటి ఆటంకం కలగకుండా వాహన తనిఖీకి ఎమ్మెల్యే పాయం సహకరించారు. పోలీసుల పనితీరుపై ఎమ్మెల్యే సంతోషం వ్యక్తం చేశారు. వారికి అభినందనలు తెలిపారు. ఇదే స్ఫూర్తితో ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో, సజావుగా పూర్తయ్యేలా చూడాలని సూచించారు.



# ఉపాధి హామీ పనులను పర్యవేక్షించాలి

**- హాజరు శాతం తప్పనిసరి**
**- మెట్ల సమావేశంలో ఎంపీడీవో రామకృష్ణ**



పినపాక/తరంగాలు

ఉపాధి హామీ పనులను పర్యవేక్షించకుండా నిర్లక్ష్యం చేస్తే సహించేదని పినపాక ఎంపీడీవో రామకృష్ణ అన్నారు. గురువారం పినపాక మండల కేంద్రంలో గల రైతు వేదికలో ఉపాధి హామీ పనులపై పంచాయతీ కార్యదర్శులు, ఏపీవో, టీఏ, మెట్లు సెక్రటరీలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూలీలకు ఇచ్చే డబ్బులు పెండింగ్‌లో పెట్టకుండా వెంటనే చెల్లిస్తే కూలీల సంఖ్య పెరుగుతోందన్నారు. గ్రామాల వారీగా ఉపాధి పనులకు ఎంత మంది వస్తున్నారనే విషయాన్ని అడిగి తెలుసుకున్నారు. అన్ని గ్రామాల్లో కూలీల సంఖ్య పెంచి, ఉపాధి పనులు నాణ్యతతో చేయించాలని సూచించారు. కూలీ డబ్బులు పెండింగ్‌లో ఉంచకుండా సక్రమంగా చెల్లించాలన్నారు. హాజరు శాతం కచ్చితంగా నమోదు చేయాలని సూచించారు. కొలత పద్ధతి ఆధారంగా ఉపాధి హామీ కూలీలకు నగదు చెల్లిస్తారని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో వెంకటేశ్వరరావు, ఏపిఓ వీరభద్ర స్వామి, ఉపాధి హామీ సిబ్బంది, పంచాయతీ సెక్రటరీలు పాల్గొన్నారు.



# ఇళ్లకు అందించే నీటికి ఈ పరీక్షలు తప్పనిసరి

**- ఎంపీడీఓ రామకృష్ణ**



పినపాక/తరంగాలు

రక్షిత మంచినీటి సరఫరా కార్యక్రమంలో భాగంగా గ్రామపంచాయతీల ఆధ్వర్యంలో వాటర్ ట్యాంకుల నుండి ఇళ్లకు సరఫరా చేసే నీటికి క్లోరిన్ పరీక్షలు తప్పనిసరి అని పినపాక ఎంపీడీవో రామకృష్ణ అన్నారు. ఆర్డబ్ల్యూఎస్ ఏఈ విజయకృష్ణ ఆధ్వర్యంలో సెక్రటరీలతో సమావేశాన్ని పినపాక ఎంపీడీవో కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేశారు. క్లోరిన్ పరీక్షలు నిర్వహించే కిట్లను ప్రతి సెక్రటరీకి అందజేశారు. ఆర్డబ్ల్యూఎస్ ల్యాబ్ సిబ్బంది ప్రవీణ్, వెంకట్ సెక్రటరీలకు పరీక్ష చేసే విధానాన్ని వివరించారు. వాటర్ ట్యాంకులలో బ్లీచింగ్ వాటర్ కలిపిన తర్వాత ట్యాంకు వద్ద, మధ్య ఇంటి వద్ద, చివరి ఇంటి వద్ద ట్యాంకుల నుండి అందించే నీటి పరీక్ష చేయాలని అన్నారు. పీహెచ్ విలువలను మారే రంగులను ప్రయోగపూర్వకంగా వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో వెంకటేశ్వరరావు, సూపరెంట్ శ్రీనివాసరావు, సెక్రటరీలు, కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు



# నూతన వధూవరులను ఆశీర్వదించిన పెసర్ విజయ చందర్ రెడ్డి



తరంగాలు /సంగెం

సంగెం మండలం గవిచర్ల గ్రామానికి చెందిన శక్తి కేంద్ర ఇంచార్జి బై కానీ ఎల్ల గౌడ్ కూతురు వివాహ మహోత్సవానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ పెసర్ విజయ చందర్ రెడ్డి ఈ యొక్క కార్యక్రమంలో మండల అధ్యక్షులు బుట్టి కుమారస్వామి, వరంగల్ జిల్లా కార్యదర్శి మొలుగూరి శ్రీనివాస్ ఛౌకీధార్, మాజీ మండల అధ్యక్షులు వడ్డీ దేవేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు తక్కలపెల్లి వేంకటేశ్వర్ రావు,మండల ప్రధాన కార్యదర్శులు కీసరీ వీరయ్య, బూక్య వెంకన్న, మండల కార్యదర్శి అచ్చ రాజు, కిసాన్ మోర్చ మండల అధ్యక్షులు పోశాల కిశోర్, ఓబిసి మోర్చా మండల అధ్యక్షులు రంగరాజు క్రిష్ణ, మండల ఉపాధ్యక్షులు లింగాల శ్రీనివాస్ రెడ్డి,పోలబోయిన పైడి, బోగీ కోటేశ్వర్, బూత్ అధ్యక్షులు నర్సయ్య, రాంబాబు,రమణాచారి,అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ స్థలాల పరిరక్షణకు పకడ్బందీ చర్యలు చేపట్టాలి

**-జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్**



తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం


ప్రభుత్వ స్థలాల పరిరక్షణకు పకడ్బందీ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. గురువారం నూతన కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో భూ రక్షణా బృందాలతో ప్రభుత్వ స్థలాల పరిరక్షణపై కలెక్టర్ సమీక్ష చేశారు. ఈ సందర్భంగ కలెక్టర్ మాట్లాడుతూ, విలువైన ప్రభుత్వ స్థలాలు అన్యాక్రాంతం కాకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రభుత్వ స్థలాల గుర్తింపు చేసి, అట్టి జాబితాను తగుచర్యల నిమిత్తం భూ రక్షణా బృందాలకు అందజేసినట్లు, వాటిపై తీసుకున్న చర్యలపై నివేదిక సమర్పించాలన్నారు. సమీక్షలో స్థలాల వారిగా అధికారులు చేపట్టిన చర్యలపై కలెక్టర్ సమీక్షించారు. ఖాళీ స్థలాల్లో క్రమబద్ధీకరణ జీవో 59 లో చేసుకున్న దరఖాస్తులు తిరస్కరణకు గురయిన చోట వెంటనే స్థలాలు స్వాధీనం చేసుకొని, ఫెన్సింగ్, సిసి కెమెరాల ఏర్పాటుచేసి, రక్షణ చర్యలు చేపట్టాలన్నారు. బృందాలు క్షేత్ర పరిశీలన చేసి చర్యలు తీసుకోవాలని అన్నారు. బృందాలు క్రియాశీలకంగా పనిచేయాలని, ప్రతి ప్రభుత్వ స్థలం పరిరక్షణ చేయాలని అన్నారు. వైఎస్సార్ కాలనిలో ఎక్స్ సర్వీస్ మెన్ లకు కేటాయించిన అసైన్డ్ భూమిపై సర్వే చేసి సమగ్ర నివేదిక సమర్పించాలన్నారు. ఎన్ని ప్లాట్లు ఉన్నవి, ఎన్ని ప్లాట్లలో నిర్మాణాలు ఉన్నవి, ఎన్ని ఖాళీ ప్లాట్లు ఉన్నది తనిఖీలు చేయాలన్నారు. ప్లాట్ల విషయమై ఆధారాలకు నోటీసులు ఇవ్వాలన్నారు. పువ్వాడ ఉదయ్ నగర్ లో ఖాళీ ప్లాట్ల విషయమై చర్యలు చేపట్టాలన్నారు. టేకులపల్లి డబల్ బెడ్ రూమ్ ఇండ్లలో లబ్ధిదారులు నివాసం లేని వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ స్థలాల్లో ఉన్న నిర్మాణాలు గుర్తించి తొలగించాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు బి. సత్యప్రసాద్, డి. మధుసూదన్ నాయక్, ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి, శిక్షణా సహాయ కలెక్టర్లు మయాంక్ సింగ్, యువరాజ్, ఖమ్మం ఆర్డీవో జి. గణేష్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడి శ్రీనివాసులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రొజెక్టర్, కుట్టుమిషన్ల యంత్రాల పంపిణీ



తరంగాలు /సంగెం

సంగెం మండలంలోని కాపులకనపర్తి గ్రామంలో లయన్స్ క్లబ్ హనుమకొండ వారి ఆధ్వర్యంలో , ప్రభుత్వ పాఠశాలకు ఒక లక్ష విలువగల ప్రొజెక్టర్ ను , మౌస్ లు అందజేయడం జరిగింది. ఆన్‌లైన్ ద్వారా చదువుకునే విద్యార్థిని విద్యార్థులు తమ భవిష్యత్తులో అన్ని రంగాలలో రాణించాలని వారు కోరినారు, అదేవిధంగా గ్రామంలో ఉచిత కుట్టు మిషన్ల శిక్షణ పూర్తి చేసుకున్న11 మంది మహిళలకు ఉచితంగా కుట్టుమిషన్ల యంత్రాల పంపిణీ చేసి, సర్టిఫికెట్లు పంపిణీ చేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు సర్వరొద్దిన్, రమేష్, గవర్నర్ ఎన్ వెంకటేశ్వరరావు, పిడిజి ప్రొఫెసర్ వి గోపాల్ రెడ్డి, ఆర్ సి కె సుబ్రాక్, నిర్మల, సెర్ఫ్ -డిఆర్ డిఏ ఏపిఎం కిషన్, సెర్ఫ్ -డిఆర్ డిఏ సిసి,సురేశ్,ఏ రామచంద్రరావు, పి శ్రీనివాసరావు, మహేందర్ రెడ్డి, ప్రొఫెసర్ ఎస్ఎం రెడ్డి, వెంకటనరసింహ, సత్యనారాయణ, మనోహర్ రావు, సత్యనారాయణ రావు, తేజ, మమత, మహిళలు, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# ఖాజీపూర్ ఘటనపై ఖండిస్తున్నాం

తరంగాలు /పరకాల:

సిద్దిపేట జిల్లా అక్బర్ పేట, భూంపేట మండలం ఖాజీపూర్ గ్రామంలో ముదిరాజ్ లను గ్రామస్తులు బహిష్కరించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని మెపా రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కొత్తగట్టు శ్రీనివాస్ ముదిరాజ్ అన్నారు. శ్రీనివాస్ మాట్లాడుతూ ఖాజీపూర్ గ్రామంలోని ముదిరాజ్ లను బహిష్కరించడమే కాకుండా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఏర్పాటు చేసుకోవద్దని అనడం విడ్డూరంగా, హాస్యస్పదంగా ఉందని గ్రామంలోని కిరాణాలలో నిత్యవసర వస్తువులు ఇవ్వద్దని, నాయి బ్రాహ్మణులు కటింగ్, గడ్డం చేయవద్దని రజకులు బట్టలు ఉతకవద్దని ఎవరైనా చనిపోతే చావు డప్పు కొట్టవద్దని,



వీటిని అతిక్రమించితే 5 వేల జరిమానా అని గ్రామ పెద్దలు జారీ చేయడం పట్ల తీవ్రంగా ఆగ్రహించారు. ముదిరాజులకెందుకు కులవృత్తి వర్తించదని, చెరువులో చేప పిల్లలను వేసి రాత్రింబవళ్లు కంటికి రెప్పలా కాపాడుతూ చేపలను సంరక్షించుకుంటూ, చేపలను అమ్ముకోవడమే ముదిరాజ్ లకు జీవనోపాధి అని ఖాజీపూర్ గ్రామ పెద్దలు ముదిరాజ్ లకు ఎవరు సాయం చేయవద్దని అనడం విడ్డూరంగా ఉందని తీవ్రంగా ఖండిస్తున్నాం. ముదిరాజ్ కులస్తులు సిద్దిపేట కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని వినతిపత్రం అందజేశారు. ముదిరాజ్ లకు న్యాయం జరగకపోతే మెపా ఆధ్వర్యంలో ముదిరాజ్ లకు అండదండగా ఉంటూ, వారి పక్షాన్నే నిలబడి పోరాటం చేస్తామని అన్నారు.

# అసైన్డ్ భూములు స్వాధీనం

-ఖమ్మం అర్బన్ ఎమ్మార్వో సిహెచ్.స్వామి



తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం

అసైన్డ్ చేసిన స్థలం నిరుపయోగంగా ఉండడంతో తిరిగి స్వాధీనం చేసుకుంటున్నట్లు ఖమ్మం అర్బన్ మండల తహసీల్దార్ సిహెచ్. స్వామి తెలిపారు. 1997, 2005 సంవత్సరాల్లో ఖానాపురం, వైఎస్సార్ కాలనీ, సర్వే నెంబర్ 37 లో స్వాతంత్ర్య సమరయోధులకు ఒక్కొక్కరికి 144 చదరపు గజాల చొప్పున 439 మందికి ప్రభుత్వ స్థలాన్ని అసైన్డ్ చేయడం జరిగిందని ఆయన అన్నారు. అట్టి స్థలంలో అసైన్డ్ చేసిన వారు వుండకపోవడం, కొందరు అట్టి స్థలాలను మరొకరికి అమ్ముకోవడం జరిగినట్లు ఆయన తెలిపారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం అసైన్డ్ భూమిని ఏ ఉద్దేశ్యం కోసం ప్రభుత్వం ఇచ్చిందో, దాని ప్రకారం ఇండ్లు కట్టుకొని నివాసం ఉండాలి కానీ, ఇతరులకు అమ్ముకోవడానికి వీలులేదని ఆయన అన్నారు. దాదాపు 25 సంవత్సరాలుగా అసైన్డ్ చేసిన స్థలాలు నిరుపయోగంగా ఉండడంతో అట్టి స్థలాలను ప్రభుత్వం తిరిగి స్వాధీనం చేసుకోవడానికి చర్యలు చేపట్టిందని ఆయన తెలిపారు. ఇందులో భాగంగా గురువారం రెవిన్యూ, మునిసిపల్, పోలీసు అధికారులు అట్టి స్థలాల్లో ఉన్న 20 బేస్మెంట్లు, 20 షెడ్లను తొలగించి, ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకోవడం జరిగిందని తహసీల్దార్ తెలిపారు. ఇట్టి స్థలాలపై అభ్యంతరాలు ఉన్నవారు, తమ వద్ద నున్న ఒరిజినల్ పట్టాలతో ఖమ్మం అర్బన్ మండల తహసీల్దార్ ని సంప్రదించాలని ఆయన అన్నారు.

# ఏప్రిల్ 3 4వ తేదీలలో జరిగే ఎస్ఎఫ్ఐ 36వ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

-ఎస్ఎఫ్ఐ వరంగల్ జిల్లా అధ్యక్షుడు చుక్క ప్రశాంత్



తరంగాలు/పర్వతగిరి:

గురువారం రోజున పర్వతగిరి మండలంలోని మోడల్ స్కూల్/జూనియర్ కళాశాల ముందు విద్యార్థులతో కలిసి వరంగల్ జిల్లా కేంద్రంలో ఏప్రిల్ 3, 4 తేదీలలో జరిగే ఎస్ఎఫ్ఐ వరంగల్ జిల్లా 36వ మహాసభలను జయప్రదం చేయాలని వాల్ పోస్టర్స్ ఆవిష్కరించడం జరిగింది. అనంతరం ఎస్ఎఫ్ఐ వరంగల్ జిల్లా అధ్యక్షుడు చుక్క ప్రశాంత్ మాట్లాడుతూ వరంగల్ జిల్లా 36వ జిల్లా మహాసభలో జిల్లా కేంద్రంలోని శివనగర్ , రఘునాథ్ భవన్ స్థానిక ఎస్ఎఫ్ఐ ఆఫీసులో జిల్లా మహాసభలు ఘనంగా నిర్వహించడం జరుగుతుంది. ప్రస్తుతం విద్యా వ్యవస్థ ఏ విధంగా కాపాడుకోవడం కోసం విద్యార్థులు భవిష్యత్తు పోరాటాలకు పునాదులను వేసే విధంగా ఈ మహాసభ జరుగుతుందని అన్నారు అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం విద్యార్థులు ఉద్యమంలో ముందుండి సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని అన్నారు అదేవిధంగా ప్రభుత్వ విద్యా వ్యవస్థ పరిరక్షించాలని సంక్షేమ హాస్టల్స్ గురుకుల పాఠశాలలో మెరుగైన సౌకర్యం కల్పించాలని స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని అధిక ఫీజులను అరికట్టాలని విద్యార్థులందరికీ నాణ్యమైన విద్యను అందించాలని అన్నారు కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం విద్యారంగానే పూర్తిగా విస్మరించి విద్యను ప్రైవేటీకరించాలని చూస్తున్నదని అన్నారు. దేశంలోనే ప్రైవేటు యూనివర్సిటీలను తీసుకువచ్చి విద్యను వ్యాపారంగా మార్చి విద్యార్థులను విద్య దూరం చేసే విధంగా చేస్తున్నదని అన్నారు ప్రభుత్వ యూనివర్సిటీలకు నిధులు తగ్గించి విద్యారంగంలో మూడో విశ్వాసాలు మూఢనమ్మకాలు జ్యోతిష్య శాస్త్రాలను జొప్పించే ప్రయత్నం చేస్తుందని అన్నారు అదేవిధంగా కేంద్ర బడ్జెట్లో విద్యా రంగానికి 10 శాతం రాష్ట్ర బడ్జెట్లో 30% నిధులు కేటాయించాలని అన్నారు ఎస్ఎఫ్ఐ 36వ జిల్లా మహాసభలకు మేధావులు ఉపాధ్యాయులు విద్యార్థులు అందరూ సహకరించి విజయవంతం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు యుగేందర్,వెంకట్,గణేష్,వంశీ దిలీప్,మణికుమార్,మహేష్ తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లు పకడ్బందీగా నిర్వహించాలి

-జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా





తరంగాలు //భద్రాద్రి ప్రతినిధి //

యాసంగి ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా అధికారులను ఆదేశించారు. గురువారం ఐ డి ఓ సి లోని సమావేశ మందిరంలో జిల్లా పౌరసరఫరాల సంస్థ మరియు శాఖ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియపై కొనుగోలు కేంద్రాల ఇన్‌చార్జ్‌లు, వ్యవసాయ, సహకార, డీఆర్‌డీఏ, తూనికలు కొలతలు, రవాణా, మార్కెటింగ్ శాఖ అధికారులు, రైస్ మిల్లర్లతో సన్నాహక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 1,11,369 మెట్రిక్ టన్నుల దాన్యం వస్తుందనే అంచనాతో 128 దాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. అవసరాన్ని బట్టి అదనపు దాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రైతన్న పండించిన ధాన్యానికి గిట్టుబాటు ధర కల్పనకు ఏ, బి గ్రేడ్ రకాలుగా విభజించి మద్దుతు ధర ప్రకటించినట్లు చెప్పారు. ఏ గ్రేడ్ ధాన్యం 2203, బి గ్రేడ్ రకం 2183 రూపాయలుగా మద్దుతు ధర నిర్ణయించినట్లు చెప్పారు.ఏప్రిల్ 1వ తేదీ న 61కొనుగోలు కేంద్రరాలు , ఏప్రిల్ 5 న 36 కొనుగోలు కేంద్రరాలు మరియు ఏప్రిల్ 10 న 31 ధాన్యం కొనుగోలు కేంద్రరాలను ప్రారంభించాలన్నారు.ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పాటించాలని, ఉల్లంఘన జరిగితే ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ప్రజాప్రతినిధులకు చెందిన ఫ్లెక్సీలు, ఫొటోలు లాంటివి లేకుండా చూసుకోవాలన్నారు. ఈ సంవత్సరం ఉష్ణోగ్రతలు ఎక్కువగా ఉన్నందున ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు ,హమాలీలు వడ దెబ్బకు గురి కాకుండా టెంట్లు, షెడ్ నెట్‌లు, చలువ పందిళ్లు ఏర్పాటు చేసి నీడ ఉండేవిధంగా చూసుకోవాలన్నారు. తాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. కొనుగోలు కేంద్రాల్లో రద్దీ నియంత్రణకు వ్యవసాయ అధికారులు క్రాప్ బుకింగ్ చేసిన ప్రకారం రైతులకు టోకెన్లు జారీ చేయాలని చెప్పారు. కొనుగోలు కేంద్రాల్లో చేయాల్సిన ఏర్పాటుపై చెక్ లిస్టు జారీ చేస్తామని, ఆ ప్రకారం ఏర్పాట్లు చేసి ధృవీకరణ నివేదికలు అందచేయాలని చెప్పారు. మన జిల్లాకు సమీప రాష్ట్రాల నుండి దాన్యం వచ్చే అవకాశం ఉన్నందున నియంత్రణకు సరిహద్దులో 8 చెక్ పోస్టులను ద్వారా పటిష్ట నిఘా ఏర్పాటు చేసినట్లు చెప్పారు. రైతులు పండించిన ప్రతి దాన్యం గింజను కొనుగోలు చేయాలని చెప్పారు. కొనుగోలు చేసిన దాన్యాన్ని ఏ రోజు కారోజు ఆన్లైన్ చేసి రైస్ మిల్లులకు తరలించాలని దిగుమతిలో జాప్యం జరుగకుండా రైస్ మిల్లర్లు తగు చర్యలు తీసుకోవాలని చెప్పారు. కొనుగోలు ప్రక్రియపై ఆయా శాఖల అధికారులు, సిబ్బంది పూర్తిస్థాయిలో సన్నద్ధంగా ఉండాలని చెప్పారు. దాన్యం విక్రయాలు నిర్వహణపై రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. వ్యవసాయ అధికారులు, కొనుగోలు కేంద్రాల ఇన్చార్జిలు పూర్తి స్థాయిలో అవగాహన కలిగి ఉండాలని చెప్పారు. నాణ్యతా ప్రమాణాలు పాటించడం వల్ల రైతులకు మంచి ధర లభిస్తుందని, వ్యవసాయ అధికారుల సలహాలు, సూచనలు పాటించు విధంగా రైతులను సన్నద్ధం చేయాలని చెప్పారు. తరుగు పేరుతో రైతులను ఇబ్బందులకు గురిచేస్తే సెంటర్ ఇన్చార్జిపైనా, మిల్లర్లుపైనా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతి రైతు విక్రయాలు నిర్వహణకు వచ్చునపుడు ఆధార్, బ్యాంకు, పట్టాదారు పాసుపుస్తకం జిరాక్సు వెంట తెచ్చుకోవాలని చెప్పారు.రైతు యొక్క ఆధార్ కార్డుకు లింక్ అయిన మొబైల్ నెంబర్ కు వచ్చే ఓటీపీ ఆధారంగా రైతు యొక్క రిజిస్ట్రేషన్ చేయడం జరుగుతుందని ఈ యాసంగి నుంచి కొత్తగా ఐరీస్ ద్వారా ధాన్యం సేకరణ పద్ధతిని అమలు పరుస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.గన్నీ సంచులు కూడా సిద్ధంగా ఉంచాలని, ఆన్లైన్ చేసిన రైతులకు మాత్రమే గన్ని సంచులు ఇవ్వాలని చెప్పారు. గన్నీ సంచులు తీసుకున్న రైతుల వివరాలను రిజిష్టరులో నమోదులు చేయాలని చెప్పారు. కొనుగోలు కేంద్రాల్లో టార్పాలియన్లు, మాయిశ్చర్స్ సిద్ధంగా ఉంచాలని చెప్పారు. తూకపు బాట్లు తనిఖీ చేసి సీల్స్ వేయాలని చెప్పారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ధాన్యం కొనుగోలు ప్రక్రియను విజయవంతం చేయాలనిఅధికారులకు సూచించారు.సీఎంఆర్ 2023 - 24 ఖరీఫ్ సంబంధించి డెలివరీలను సకాలంలో చేయు విధంగా రైస్ మిల్స్ ను తనిఖీ చేసి వారంలోగా నివేదికలు అందించవలసిందిగా పౌరసరఫరాల అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అనంతరం వ్యవసాయ మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన ధాన్యం మద్దతు ధర, నాణ్యతా ప్రమాణాలకు సంబంధించిన గోడ పత్రికను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్ , డిఆర్డిఓ విద్యచందన , పౌర సరఫరాల సంస్థ మేనేజర్ త్రినాధ్, పౌర సరఫరాల అధికారి రుక్మిణి, డిసిఓ కుర్షిథ్ , వ్యవసాయ అధికారి బాబురావు , జిసిసి మేనేజర్ విజయకుమార్ , తూనికలు కొలతల అధికారి మనోహర్, మార్కెటింగ్ అధికారి అలీం. రెస్ మిలర్ అసోసియేషన్ నుండి ఆనందరావు, రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నాడు.

# టి డబ్ల్యూ జె ఎఫ్ రాష్ట్ర కమిటీ కౌన్సిల్ సభ్యుడిగా కాశయ్య గౌడ్

తరంగాలు /డోర్నకల్



తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడాల సోమయ్య ఆధ్వర్యంలో మహబూబాబాద్ జిల్లా టి డబ్ల్యూ జె ఎఫ్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. డోర్నకల్ నియోజకవర్గ చిన్న గూడూర్ మండలం పగిడిపల్లి గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ భూపతి కాశయ్య గౌడ్ ను టి డబ్ల్యూ జె ఎఫ్ రాష్ట్ర కమిటీ కౌన్సిల్ సభ్యులుగా నియమించినట్లు ఆయన తెలిపారు. తన నియమాకానికి సహకరించిన అందరికీ కాశయ్య గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో టి డబ్ల్యూ జె ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఆనందం, రాష్ట్ర ఉపాధ్యక్షులు బండి విజయ్ కుమార్, నాగేశ్వరరావు, శ్రీనివాస్, టి డబ్ల్యూ జె ఎఫ్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు

# చెక్ పోస్ట్ ను ఆకస్మిక తనిఖీ చేసిన ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్



తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం సింగరేణి మండలం

ఎన్నికల ప్రవర్తన నియమావళి పక్కాగా అమలు చేయాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు. గురువారం ఖమ్మం రూరల్ డివిజన్ పరిధిలోని కారేపల్లి క్రాస్ వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ ను పోలీస్ కమిషనర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ జిల్లాలో మోహరించిన కేంద్ర పోలీసు బలగాలతో పాటు స్థానిక పోలీసులు చెక్ పోస్టుల వద్ద తనిఖీలు ముమ్మరం చేస్తున్నట్లు తెలిపారు. ఎన్నికలలో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు తావు లేకుండా సరిహద్దులో పటిష్టమైన చెక్ పోస్ట్ లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఖమ్మం పోలీస్ కమిషనరేట్ పరిధిలోకి ప్రవేశించే అన్ని మార్గాల్లో చెక్ పోస్టులను ఏర్పాటు చేశామని, జిల్లాల నుంచి వచ్చే ప్రతి వాహనాన్ని, నగరం నుంచి వెళ్తున్న వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నారని తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా సరైన ఆధారాలు చూపించకుండా తరలించే నగదు,నగలు, ఇతరత్రా సొత్తును సీజ్ చేసి, సంబంధిత అధికారులకు అప్పగిస్తారని తెలిపారు. ఎన్నికల నిబంధనల మేరకు రూ. 50 వేలకు మించి నగదు తీసుకువెళ్లరాదని, పెద్ద మొత్తంలో నగదు, ఆభరణాలు ఉంటే తప్పనిసరిగా వెంట సంబంధిత పత్రాలు ఉండాలని సూచించారు. జిల్లాలో 12 ఎఫ్ఎస్టి, 15 ఎస్ఎస్టి, 2 ఇంటిగ్రేటెడ్ ఇంటర్ స్టేట్ బోర్డర్ చెక్ పోస్టులు, 10 ఇంటర్ స్టేట్ చెక్ పోస్టులు, 8 ఇంటర్ డిస్ట్రిక్ట్ చెక్ పోస్టులు ఏర్పాటు చేశామని, 24 /7 గట్టి నిఘా ఉంచామని తెలిపారు. తనిఖీలు చేస్తున్న పోలీసులకు ప్రజలు సహకరించాలని సూచించారు .


# శ్రీ భద్రకాళి దేవస్థానంలో హుండీల లెక్కింపు

తరంగాలు /హన్మకొండ ప్రతినిధి



వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధి గాంచిన శ్రీ భద్రకాళి దేవస్థానంలో 28-03-2024 గురువారం రోజున హుండీలు విప్పి లెక్కింపు జరుపగా రూ. 39,33,24000 (అక్షరాల ముప్పది తొమ్మిది లక్షల ముప్పది మూడు వేల రెండు వందల నలబై రూపాయలు) ఆదాయం సమకూరినది.ఇట్టి ఆదాయం దేవాలయ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో జమచేయనైనది. విదేశీ కరెన్సీ 387 అమెరికా డాలర్లు,30 బ్యాంక్ ఆఫ్ ఇంగ్లాండ్ పౌండ్స్,31 మలేషియా రిగ్గిట్స్ లభించాయి.హుండిలో వెళ్ళిన వెండి,బంగారం తిరిగి హుండిలో వేయడం జరిగినది.ఈ హుండీ లెక్కింపు కార్యక్రమానికి ఎం.అనిల్ కుమార్,దేవాదాయ శాఖ కార్యాలయ పరిశీలకులు పర్యవేక్షించారు.శ్రీ లక్ష్మి వేంకటేశ్వర సేవ సమితి 100 సభ్యులు, దేవాలయ ప్రధానార్చకులు భద్రకాళి శేషు,దేవాలయ సిబ్బంది పాల్గొన్నారని కార్యనిర్వహాణాధికారి శేషు భారతి తెలిపారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే మొలుగూరి



**తరంగాలు /పరకాల:**
గురువారం రోజున ఆర్ ఆర్ గార్డెన్ లో జరిగిన రాచర్ల సుమిత్ర,రాజేష్ బావమరిది వెలదండి మంజుల,సుధాకర్ కుమారుడు నరేష్ కుమార్ వెడ్స్ నేహా వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు పరకాల మాజీ ఎమ్మెల్యే మొలుగురి బిక్షపతి తో పాటు కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు కొయ్యడా శ్రీనివాస్, సీనియర్ రిపోర్టర్ దార్న. వేణుగోపాల్, సాయి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# పొలిటికల్ సైన్స్ హెచ్ఓడిగా డాక్టర్ సంకినేని వెంకట్



**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి**
కాకతీయ యూనివర్సిటీలో పొలిటికల్ సైన్స్ హెచ్ఓడిగా ప్రమోషన్ పొందిన డాక్టర్ సంకినేని వెంకట్ మాదిగ సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న లంబాడి హక్కుల పోరాట సమితి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు పోరిక ఈశ్వర్ సింగ్,ఎమ్మార్పీఎస్ జాతీయ అధికార ప్రతినిధి మంద కుమార్ లు మాట్లాడుతూ పాలకుర్తి మండలం లోనీ మారుమూల గ్రామం దళితవాడలో పుట్టి పెరిగి విద్య ఒక్కటే అన్ని సమస్యలకు పరిష్కారమని పట్టు వదలకుండా కాకతీయ యూనివర్సిటీలోనే డిగ్రీ,పిహెచ్డి పూర్తి చేసుకుని కాకతీయ యూనివర్సిటీలోనే అసిస్టెంట్ ప్రొఫెసర్ గా,ప్రొఫెసర్ గా అంచలంచలుగా ఎదిగి నేటి రోజు పొలిటికల్ సైన్స్ హెచ్వోడిగా ఎదగడం అనేది చాలా గొప్ప విషయమని నల్ల జాతి ఉద్యమ నాయకుడు నెల్సన్ మండేలా ఒక సందర్భంలో ఎడ్యుకేషన్ ఇస్ ద బెస్ట్ టు చేంజ్ ద వరల్డ్ అని అన్నారు అని సమాజంలో ఉన్న అసమానతలు వైదొలగాలన్న సమాజంలో గౌరవంగా బతికి సమ సమాజం కోసం సమ గౌరవం కోసం దళిత బహుజన గిరిజన విద్యార్థులు విద్య పైన పట్టు సాధించి ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఈ సందర్భంగా అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఇండస్ట్రియల్ చైర్మన్ ఈగ మల్లేశం,ఎమ్మార్పీఎస్ జాతీయ అధికార ప్రతినిధి మంద కుమార్,విజయ్ కుమార్ మాదిగ,పుట్ట రవి మాదిగ,బిర్రు మహేందర్,డాక్టర్ పుల్ల శ్రీనివాస్,అనేకమంది ప్రొఫెసర్లు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# అంతర్ రాష్ట్ర సరిహద్దు పోలీసు అధికారుల సమన్వయ సమావేశం

**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం**
అంతర్ రాష్ట్ర సరిహద్దు పోలీసుల సమిష్టి కృషి, సమాచార మార్పిడితో ఫ్రీ అండ్ ఫెయిర్ ఎన్నికలు నిర్వహించాలని ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్, ఏలూరు ఎస్పీ డి.మేరి ప్రశాంతి అన్నారు.పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో అంతర్రాష్ట్ర సరిహద్దు జిల్లాలో అక్రమ రవాణా, చట్ట వ్యతిరేక కార్యకాలాపాలకు కట్టడి చేసేందుకు చేపట్టిన చర్యలలో భాగంగా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఖమ్మం, ఏలూరు జిల్లాల పోలీస్ అధికారుల సమన్వయ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్, ఏలూరు ఎస్పీ మేరి ప్రశాంతి, ఖమ్మం అడిషనల్ డీసీపీ ప్రసాద్ రావు, కల్లూరు ఏసీపీ రఘు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ ప్రసన్న కుమార్, జంగారెడ్డిగూడెం డిఎస్పీ రవిచందర్, న్యూజివీడు డిఎస్పీ లక్ష్మయ్య, సరిహద్దు పోలీస్ స్టేషన్ల సిఐలు,ఎస్సైలు పాల్గొన్నారు.సమావేశంలో పోలీస్ అధికారులు మాట్లాడుతూ అంతరాష్ట్ర, అంతర్ జిల్లా పోలీస్ ప్రవేశ, నిష్క్రమణ మార్గాలలో 24/7 చెక్ పోస్టులను ఏర్పాటు చేసి పకడ్బందీగా తనిఖీలు చేపట్టేలా అధికారులు సమన్వయంతో ముందుకు వెళ్లాలని సూచించారు. సరిహద్దులో పటిష్ట నిఘా పెట్టడంతో పాటు అక్రమ మద్యం, నగదు సరఫరాపై నియంత్రణ చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. అదేవిధంగా గంజాయి, ఇతర మాదక ద్రవ్యాల రవాణాను నియంత్రించాలన్నారు. ఎన్నికల నియమావళి పరిరక్షణే



ధ్యేయంగా సరిహద్దు పోలీస్ అధికారులు సమన్వయంతో పనిచేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. నాన్ బెయిలబుల్ వారెంట్ విషయంలో ఇరు జిల్లాల, రాష్ట్రాల అధికారులు సహకరించుకుంటూ ముందుకు వెళ్లాలన్నారు. పాత దొంగలు, నేరస్తుల సంచారం కట్టడి, ఇంటలిజెన్స్ సమాచారం పంచుకోవడం తదితర అంశాలపై చర్చించారు. రౌడీ షీటర్లు,గతంలో అక్రమ రవాణా చేస్తూ పట్టుబడిన వారిపై ప్రత్యేక నిఘా పెట్టాలని, సరిహద్దులో హైవే పెట్రోలింగ్, మొబైల్ పెట్రోలింగ్ పెంచాలని, పోలీస్ అధికారులు వాట్సప్ గ్రూప్‌లను ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు సమాచారాన్ని అందించాలన్నారు. ఇరు రాష్ట్రాల పోలీసులు పరస్పర సహాయ సహకారాలు అందించుకుంటూ ఎన్నికలు సజావుగా సాగేలా చర్యలు చేపట్టాలని,సరహద్దుల్లో ఉన్న సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారించి తనిఖీలు చేయాలన్నారు. ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు చెక్ పోస్టులను సంబంధిత అధికారులు ఏర్పాటు చేసుకొని నిరంతరాయంగా తనిఖీలు చేపట్టాలని సూచించారు.

# పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలి

**-జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్**

**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం**
రానున్న లోక్ సభ ఎన్నికల నిర్వహణలో భాగంగా పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లాఎన్నికల అధికారి, కలెక్టర్ వి.పి. గౌతమ్ అధికారులను ఆదేశించారు. గురువారం నూతన కలెక్టరేట్ లోని సమావేశమందిరంలో నిర్వహించిన ఎ.ఎల్.ఎమ్.టి. సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ, లోక్ సభ ఎన్నికల నిర్వహణలో విధులు నిర్వహిస్తున్న వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తప్పనిసరిగా పోస్టల్ బ్యాలెట్ ఫారం 12 ని వినియోగించుకోవాలన్నారు. ఇందుకు గాను సీఈఓ కార్యాలయపు వెబ్ సైట్ నందు ఉన్న పోస్టల్ బ్యాలెట్ కు సంబందించిన వివరాలను ఎన్ఐసి ద్వారా పొందుపరిచి పోస్టల్ బ్యాలెట్ కు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ క్రమంలో ప్రతి జిల్లా అధికారి తమ కార్యాలయ సిబ్బందితో



సహా తమ వివరాలను పొందుపరిచే బాధ్యత కార్యాలయ అధికారి, నోడల్ అధికారిదేనని కలెక్టర్ స్పష్టం చేసారు. మే 6వ తేదీ వరకు పోస్టల్ బ్యాలెట్ దరఖాస్తులు తీసుకుంటామన్నారు. పోస్టల్ బ్యాలెట్ విషయంలో ఎన్నికల రోజున విధులు నిర్వహించే పోలింగ్ సిబ్బందికి, ఈ ప్రక్రియలో పాల్గొనే పోలింగ్ సిబ్బందికి, పోలీస్ సిబ్బందికి, సర్వీస్ ఓటర్లకు ఫారం 12 అందించి దరఖాస్తు చేసుకున్న ఓటర్లకు ఓటర్ ఫెసిలిటేశన్ సెంటర్లో ఓటింగ్ చేసే విధంగా ఏర్పాటు చేయాల్సి ఉంటుందన్నారు. ఫెసిలిటేశన్ సెంటర్లో పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేయడానికి వచ్చే ఇతర జిల్లా, ప్రాంత సిబ్బందికి ఒక రోజు స్పెషల్ క్యాజువల్ లీవ్ మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ఓటర్లను గుర్తించడం వారికి ఫారం 12 అందించి జిల్లాలో అత్యధికంగా ఓటింగ్ శాతం పెంచాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు బి. సత్యప్రసాద్, డి. మధుసూదన్ నాయక్, శిక్షణ సహాయ కలెక్టర్లు మయాంక్ సింగ్, యువరాజ్, జిల్లా రెవిన్యూ అధికారిణి ఎం. రాజేశ్వరి, ఖమ్మం, కొత్తగూడెం ఆర్.డి.ఓ లు గణేష్, మధు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నిక ల శిక్షణ కు ఎన్నికల సిబ్బంది తప్పకుండ హాజరు కావాలి

**-జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆలా**

**తరంగాలు //భద్రాద్రి ప్రతినిధి //**
లోక్ సభ 2024 ఎన్నికల విధుల కొరకు ఎంపిక కాబడిన సిబ్బంది కి ముఖ్య సూచన : ది. 01-04-2024 న మరియు 02-04-2024 న ఎంపిక చేయబడిన సిబ్బంది కింద పేర్కొన్న కేంద్రాలలో తప్పనిసరిగా శిక్షణకు హాజరు కాగలరు అని జిల్లా కలెక్టర్ ఆదేశించనైనది. భద్రాచలం నియోజకవర్గ సిబ్బంది- ప్రభుత్వ డిగ్రీ కళాశాల, పాల్వంచ, పినపాక నియోజకవర్గ సిబ్బంది -అనుబోస్ ఇంజనీరింగ్ కళాశాల, పాల్వంచ... అశ్వారావుపేట నియోజకవర్గ సిబ్బంది-పాఠశాల కాలనీ పాల్వంచ కొత్తగూడెం నియోజకవర్గ సిబ్బంది -సింగరేణి మహిళా



కళాశాల కొత్తగూడెం... ఇల్లెందు నియోజకవర్గ సిబ్బంది -శ్రీరామచంద్ర ఆర్ట్స్ సైన్స్ కాలేజ్, లక్ష్మిదేవిపల్లి, కొత్తగూడెం. శిక్షణ కేంద్రం లోనే పోస్టల్ బ్యాలెట్ కొరకు ఫామ్ 12 లో విధిగా అప్లై చేసుకొనవలెను. ఆర్డర్ కాపీ, కార్డ్ జిరాక్స్ లతో హాజరు కాగలరు. సిబ్బంది స్వీకరించిన ఫోన్ మెసేజ్ లో ఏ విధమైన కరెక్షన్స్ వున్నా శిక్షణా కేంద్రం లో సంబందిత అధికారులకు తెలియచేసి సరిచేసుకునే వీలు వున్నది కావున గమనించగలరు. విధులకు కేటాయించబడిన సిబ్బంది తప్పనిసరిగా ఆయా శిక్షణ కేంద్రాలకు ఉదయం 8.45 నిమిషాలకు హాజరు కాగలరు. శిక్షణ సాయంత్రం 5 గంటల వరకు కొనసాగుతుంది. సిబ్బంది నిర్ణీత సమయం లో హాజరు కాగలందులకు ఆదేశించనైనది. లేని ఎడల కఠిన చర్యలు తీసుకొనబడును. జిల్లా ఎన్నికల అధికారి మరియు కలెక్టర్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

# పోలీసులపై కత్తితో దాడి నిందితున్ని రిమాండ్

**తరంగాలు. / కామారెడ్డి :**
కామారెడ్డి జిల్లా రామారెడ్డి మండల కేంద్రానికి చెందిన బిట్ల రవి తండ్రి శంకర్ అతను గురువారం. తేదీ 28. 03. 20 24 నాడు అర్ధరాత్రి అందాద 1:24 నిమిషాలకు తన తండ్రితోపాటు కుటుంబ సభ్యులు తో మద్యం తాగి గొడవప డ్డాడు. అతని



తల్లిదండ్రులు పోలీస్ స్టేషన్ కు వచ్చిన తల్లిదండ్రులు డ్యూటీలో ఉన్న సిద్ధిరాములు కానిస్టేబుల్ గొడవ గురించి మాట్లాడుతుండగా బిట్ల రవి కత్తి తీసుకొని పోలీస్ స్టేషన్ కి వచ్చి వీరంగం సృష్టించాడు. అక్కడి నుండి అతని తల్లిదండ్రులు ఇంటికి వెళ్లి పోయారు. నిందితుడు బిట్ల రవి పోలీస్ స్టేషన్లో కిటికీ , తలుపు అద్దాలను పగలగొట్టి కానిస్టేబుల్ సిద్ధిరాములు పై కత్తితో దాడి చేసి చంపడానికి ప్రయత్నించినాడు. డ్యూటీలో ఉన్న ఏఎస్ఐ రవీందర్ , కానిస్టేబుల్ గణేష్ లు అడ్డురా గా వారిని బూతు మాటలు తిట్టి చేతులతో కొట్టి ఘర్షణకు దిగాడు. ఇట్టి విషయంపై రామారెడ్డి ఎస్ఐ దేవరకొండ ఎఫ్ఆర్ నమోదు చేసి , కామారెడ్డి రూరల్ సిఐ రామన్ ఆద్వర్యంలో జ్యుడీషియల్ రిమాండ్ కి పంపించారు.

# కేంద్రంలో బిజెపి ప్రభుత్వాన్ని ఓడించండి

**-ఇండియా కూటమిని గెలిపించండి**
**-సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి**

**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి**
కేంద్రంలో బిజెపి ప్రభుత్వం గత పది సంవత్సరాల నుండి సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చి ఉన్న ఉద్యోగాలను కూడా తొలగించిన చరిత్ర బిజెపి కి ఉందని.. ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేస్తూ కార్పొరేట్ శక్తులకు దేశాన్ని దోచిపెడుతూ లక్షల కోట్ల రూపాయల రాయితీస్తూ ప్రజల సంక్షేమాన్ని పూర్తిగా మరిచిందని దేశ ఆర్థిక వ్యవస్థ రోజు రోజుకు దిగజారుతుందని,మరొకపక్క ఆకలి దారిద్యం దిగువ రేఖన సుమారు 40 కోట్ల మంది జీవిస్తున్నా కేంద్ర ప్రభుత్వ పేదలపై పూర్తిగా నిర్లక్ష్యం విహిస్తుందని కొట్టేపాక రవి



అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి ఆవేదన వ్యక్తం చేశారు.వ్యవసాయ కూలీలు ..రైతుల సమస్యలు నిరంతరం ఎక్కువైతూ ఉన్నాయి. ఉద్యోగాలు రాక నిరుద్యోగ వ్యవస్థ రోజురోజుకు పెరుగుతుంది దేశంలో ఆదివాసిలపై గిరిజనులపై ముస్లిం క్రిస్టియన్స్ లపై మైనార్టీ ల పై దాడులు పెరిగినా అదుపు చేయడంలో కేంద్రం పూర్తిగా వైఫల్యం చెందింది.ప్రపంచం లో అనేక దేశాలు ఒకపక్క సాంకేతికంగా అభివృద్ధి చెందుతున్నా కానీ మనదేశంలో మూఢనమ్మకాలు మత విద్వేషాలు రెచ్చగొడుతూ పాలక ప్రభుత్వాలు తమ పాలన కొనసాగిస్తున్నారు ఇది అభివృద్ధికి గొడ్డలి పెట్టు వంటిదని ప్రజలు గమనించాలని రానున్న పార్లమెంటు ఎన్నికల్లో బిజెపిని ఓడించండి ఇండియా కూటమిని గెలిపించండి దేశాభివృద్ధికి సహకరించే విధంగా ప్రజలు కదిలి రావాలని సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి కోరారు.ఈ కార్యక్రమంలో దామెర మండల కార్యదర్శి అంబి సాంబయ్య,కోశాధికారి గొలుసుల దేవేందర్,సహాయ కార్యదర్శి ఎడ్ల మంజుల,దండు భాస్కర్,మండల నాయకులు అమ్మ సాంబయ్య,గుడికందుల శివకుమార్,కృష్ణ యాదవ్,గంధం శోభ,జయ,ఐలయ్య తదితరులు పాల్గొన్నారు

# ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

**తరంగాలు/ కొరవి** ఎన్నికల కోడ్ ను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని డిఎస్పీ తిరుపతిరావు అన్నారు. గురువారం మహబూబాబాద్ జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు డిఎస్పీ తిరుపతిరావు సీఐ నర్సయ్యల పర్యవేక్షణలో కేంద్ర బాలగాలు కురవి ఎస్ఐ గోపి ఆధర్వంలో పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో కురవి 365 జాతీయ రహదారిపై వాహనాలు తనిఖీ చేపట్టారు. ఎన్నికల నోటిఫికేషన్ జారీ అయిన నేపథ్యంలో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ పకడ్బందీగా అమలులో ఉంటుందన్నారు.



# టేట్ అర్హత ఫీజును తగ్గించాలి

**-: బీజేవైఎం జిల్లా అధ్యక్షులు వంగూరి రాఖి**



**తరంగాలు మిర్యాలగూడ ప్రతినిధి**
గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగులను మోసం చేస్తుంది నల్గొండ జిల్లా బీజేవైఎం అధ్యక్షులు వంగూరు రాఖీ అన్నారు. గతంలో టెట్ అర్హత ఫీజు ఒక పేపర్ కు రూ. 200 ఉండగా దాని రూ. 1000కి ఫీజు పెంచారు,రెండు పేపర్లు వస్తే అభ్యర్థులకు గతంలో రూ. 300 ఉండగా దాని ఏకంగా రూ. 2000కి పెంచారు. ఈ సాయి పెంచడం నిరుద్యోగులకు అన్యాయం చేయటమే, ఈ యొక్క ఫీజులను తక్షణమే తగ్గించాలని బీజేవైఎం డిమాండ్ చేస్తుంది.

# ఎమ్మెల్యే డాక్టర్ రాంచందర్ నాయక్ గారిపై అసత్య ఆరోపణలు


**- మహబూబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు బత్తుల శ్రీనివాస్ యాదవ్**



**తరంగాలు /డోర్నకల్**
కాంగ్రెస్ అంటేనే పేదల పక్షపాతి అని,సబ్బండ వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం కాంగ్రెస్ పాటుపడుతోందని,ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచందర్ నాయక్ గారి పాలనలో బూత్ స్థాయి కార్యకర్తకు కూడా పనులు ఇవ్వటం జరిగిందని మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు బత్తుల శ్రీనివాస్ యాదవ్ అన్నారు.ప్రజల కోసం అహర్నిషలు పని చేస్తున్న డోర్నకల్ ఎమ్మెల్యే పై తప్పుడు కథనాలు రాయటం సరికాదని,అక్రమాలకు అడ్డుకట్ట వేస్తున్నారన్న అక్కసుతో ఇలా రాయిస్తున్నారని ఎమ్మెల్యేపై వచ్చిన కథనాన్ని బత్తుల శ్రీనివాస్ యాదవ్ ఖండించారు. గురువారం ముల్కలపల్లి గ్రామంలో వారు మాట్లాడుతూ డాక్టర్ రాంచందర్ నాయక్ గారిపై వచ్చిన తప్పుడు కథనాన్ని ఖండించారు.కాంగ్రెస్ గెలిచిన నాటి నుంచే ప్రజా పాలనపై దృష్టి సారించిందని,గ్రామీణ ప్రాంతాల్లో అంతర్గత రహదారులు వేయిస్తూ అభివృద్ధికి పాటుపడుతోందన్నారు.అదే విధంగా పార్టీలోని అన్ని వర్గాల వారికి సముచిత ప్రాధాన్యత కల్పిస్తున్నారన్నారు.అక్రమార్కులకు అడ్డుకట్ట వేసి వారిని నిలువరిస్తున్న క్రమంలో ఆయనపై కొందరు కావాలని తప్పుడు వార్తలు రాయిస్తున్నారని మండి పడ్డారు.ప్రజా పాలనలో భాగంగా రాత్రింబవళ్లు ఆయన ప్రతి మండలం సందర్శిస్తూ అధికారులతో రివ్యూలు నిర్వహిస్తున్నారన్నారు.నిత్యం ప్రజల్లో ఉండే ప్రజా ప్రతినిధిపై అవాస్తవాలు,సత్యదూరమైన ఆరోపణలు చేయటం హేయనీయమని,ఆయన పరువుకు భంగం కలిగించే విధంగా కాంగ్రెస్ పాలనపై అసత్య ఆరోపణలు చేస్తూ కథనం రాసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని బత్తుల శ్రీనివాస్ యాదవ్ హెచ్చరించారు

# ఇది కాంగ్రెస్ తెచ్చిన కరవు


**-రైతులు ఆగమైపోతున్నా పట్టింపులేదు**
**-బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్**



**తరంగాలు-సిరిసిల్ల**
కాంగ్రెస్ పార్టీ నిర్లక్ష్య విధానాల వల్ల రైతులు ఆగమైపోతున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. రాష్ట్రంలో 15 నుంచి 20 లక్షల ఎకరాల్లో పంటలు ఎండిపోతున్నాయని చెప్పారు. ఇది కాలం తెచ్చిన కరువు కాదని కాంగ్రెస్ తెచ్చిన కరువన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలోని సారంపల్లిలో ఇటీవల వడగండ్ల వానకు నష్టపోయిన పంటలను కేటీఆర్ పరిశీలించారు. పంటల నష్టంపై రైతులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. రైతుల్లో భరోసా నిపండానికి క్షేత్రస్థాయిలో పర్యటిస్తున్నామని తెలిపారు. డిసెంబర్ 9న రూ. 2 లక్షల రుణమాఫీ చేస్తామని కాంగ్రెస్ చెప్పిందని, ఇప్పటిరకు చేయలేదని విమర్శించారు. రైతుబంధుకు కేసీఆర్ సర్కార్ రూ. 7 వేల కోట్లు సిద్ధంచేసిందని, కానీ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేసి పంటసాయాన్ని ఆపిందని చెప్పారు. తాము రైతుల కోసం ఉంచిన డబ్బులను కాంగ్రెస్ పార్టీ కాంట్రాక్టర్లకు ఇచ్చిందన్నారు. కౌలు రైతులకు కూడా రైతుభరోసా ఇస్తామని రేవంత్ రెడ్డి చెప్పారని, చివరికి వారిని కూడా మోసం చేశారని ఆగ్రహం వ్యక్తంచేశారు. మేడిగడ్డలో కుంగిన మూడు పిల్లర్లను రిపేర్ చేయడానికి రేవంత్ రెడ్డికి చేతకావడం లేదని విమర్శించారు.

# ఇంటర్ కాలేజీలకు సెలవుల ప్రకటన

**-30 నుంచి మే 31 వరకు సెలవులు**
**-ఇంటర్ బోర్డు ప్రకటన**



**తరంగాలు-హైదరాబాద్,**
: తెలంగాణ ఇంటర్మీడియట్ బోర్డు సెలవులపై కీలక ప్రకటన చేసింది. రాష్ట్రంలో ఇంటర్ కాలేజీలకు సెలవులు ప్రకటించింది. మార్చి 30వ తేదీ నుంచి అన్ని ఇంటర్ కాలేజీలకు సెలవులు ప్రకటించింది. ఇంటర్ బోర్డ్ ప్రకటన ప్రకారం.. మార్చి 30వ తేదీ నుంచి మే 31వ తేదీ వరకు సెలవులు ఉంటాయి. మళ్లీ జూన్ 1వ తేదీన కాలేజీలు తెరుచుకుంటాయి. రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేట్, ఎయిడెడ్ ఇంటర్ కాలేజీలకు ఈ సెలవులు వర్తిస్తాయని ప్రభుత్వం తెలిపింది. ఇంటర్ బోర్డు ఆదేశాలను పాటించకుండా.. ఏ కాలేజీ అయినా విద్యార్థులకు క్లాస్‌లు నిర్వహించినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు అధికారులు. వచ్చే విద్యా సంవత్సరానికి ఇంటర్ బోర్డు ఆదేశాలకు అనుగుణంగా అడ్మిషన్ల పక్రియ చేపట్టాలని ఆదేశించింది ఇంటర్ బోర్డు. అడ్మిషన్ల కోసం తేదీలను ప్రకటించినప్పుడే ప్రవేశాల పక్రియ చేపట్టాలని స్పష్టం చేసింది ఇంటర్ బోర్డు.

# కే టి ఆర్ పై హన్మకొండ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు



**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి**
రేవంత్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కే టి ఆర్ ను అరెస్ట్ చేసి అతనిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని హన్మకొండ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు.తెలంగాణా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై గత మూడు రోజుల నుండి బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ శాసన సభ్యులు కల్వకుంట్ల తారక రామారావు నిరాదారామైన ఆరోపణలు చేస్తున్నందుకు నిరసనగా పిసిసి సభ్యులు బత్తిని శ్రీనివాస్ ఆధ్వర్యంలో నాయకులతో కలిసి ఎస్.హెచ్.ఓ హన్మకొండ లో కే.టి.ఆర్. ను అరెస్ట్ చేసి అతనికి పై కటిన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేసారు.ఈ సందర్భంగా పిసిసి సభ్యులు బత్తిని శ్రీనివాస్ రావు మాట్లాడుతూ 2500 కోట్ల రూపాయలు కాంట్రాక్టర్ దగ్గర,బిల్డర్స్ దగ్గర వసూలు చేసి డిల్లి కి పంపించాడని లేని పోనీ అబద్దాలు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీపై మరియు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై వ్యక్తిగతంగా మాట్లాడుతూ వారి యొక్క పరువు భాద్యతలకు కూడా భంగం కలిగించే విధంగా మాట్లడుచున్నాడు.తెలంగాణా ముఖ్యమంత్రి లోక్ సభ ఎన్నికల తర్వాతా భారతీయ జనతా పార్టీలోకి వెళ్తాడని ముఖ్యమంత్రి స్థాయిని తగ్గించే విధముగా మాట్లడుచు తెలంగాణ ప్రజలకు తప్పుడు సంకేతాలు ఇచ్చే విధముగా మాట్లాడుతూ కే.టి.ఆర్ వద్ద ఎటువంటి ఆధారాలు లేకున్నా తప్పుడు మాటలు నిరాదార ఆరోపణలు చేస్తున్నాడు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై నిరాదారమైన మాటలు మాట్లాడి వ్యక్తిగత పరువు ప్రతిష్టకు భంగం కలిగించినందున కల్వకుంట్ల తారక రామారావు పై కేసు నమోదు చేసి అతనిపై చట్ట రీత్యా కఠిన చర్యలు తీసుకోవాలి.కే.టి.ఆర్. వ్యాఖ్యలు ఇలాగే కొనసాగితే వారి పార్టీ గుర్తింపు రద్దుకు ఎలక్షన్ కమీషన్ ను కలిసి పార్టీ గుర్తింపు రద్దును చేయాలని కోరుతామని పిసిసి సభులు బత్తిని శ్రీనివాస్ రావు అన్నారు.ఈ కార్యక్రమంలో టిపిసిసి కార్యదర్శి ఈ.వి శ్రీనివాస్ రావు, కార్పొరేటర్లు తోట వెంకటేశ్వర్లు, జక్కుల రవీందర్ యాదవ్,పోతుల శ్రీమాన్,సయ్యద్ విజయశ్రీ రజాలి, సీనియర్ నాయకులు నాయిని లక్ష్మా రెడ్డి,సయ్యద్ రజాలి,బంక సంపత్ యాదవ్,జిల్లా లీగల్ సెల్ అధ్యక్షులు తోట వెంకట రాజ్ కుమార్,లీగల్ సెల్ నాయకులు తొగరు జగన్ మోహన్ రెడ్డి,రావుల శ్రీనివాస్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకులు అలువాల కార్తిక్,జిల్లా ఎన్.ఎస్. యు ఐ అద్యక్షుడు పల్లకొండ సతీష్, యాదవ్,డివిజన్ అద్యక్షులు ఎస్. కుమార్ యాదవ్,గాండ్ల స్రవంతి, మంద రాకేశ్,బంక రాకేశ్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ సొమ్ము రూ.10.50 లక్షలు స్వాహా



**తరంగాలు /హైదరాబాద్**
బాధితులకు అందాల్సిన ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కుల సొమ్ము రూ. 10.50 లక్షలను కాజేసిన నలుగుర్ని జూబ్లీహిల్స్ పోలీసులు అరెస్టు చేశారు. నిందితుల్లో మాజీ మంత్రి హరీశ్‌రావు కార్యాలయంలో కంప్యూటర్ ఆపరేటర్‌గా పనిచేసిన నరేశ్‌కుమార్, మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు దగ్గర సహాయకుడిగా పనిచేసిన కొర్లపాటి వంశీ, అసెంబ్లీలో అటెండర్‌గా పనిచేసే బాలగోని వెంకటేశ్, గోదావరిఖనికి చెందిన పులిపాక ఓంకార్ ఉన్నారు. పోలీసుల సమాచారం ప్రకారం.. మెదక్ జిల్లా పీర్లతండాకు చెందిన పి.రవినాయక్ తన భార్య చికిత్స ఖర్చుల కోసం జనవరి 2023లో హరీశ్‌రావు క్యాంపు కార్యాలయంలో సీఎం సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్నారు. నెలలు గడిచినా సాయం అందకపోవడంతో ఆయన సచివాలయానికి వెళ్లి ఆరా తీశారు. రూ. 50 వేలు, రూ. 37,500ల చొప్పున రెండు చెక్కులు మంజూరైనట్లు తెలుసుకున్నారు. వాటిని నరేశ్‌కుమార్‌కు అప్పగించినట్లు తెలుసుకొని.. అతడ్ని పలుమార్లు కలిసినా స్పందనలేదు. నరేశ్.. ఆ చెక్కుల్ని వెంకటేశ్, కొర్లపాటి వంశీ, ఓంకార్‌లతో కలిసి జూబ్లీహిల్స్ రోడ్డు నంబరు 5లోని ఎస్‌బీఐ నుంచి డ్రా చేసినట్లు గుర్తించారు. ఈ నెల 21న రవినాయక్ ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి నరేశ్‌కుమార్, వెంకటేశ్, వంశీ, ఓంకార్‌లను అరెస్టు చేసినట్లు జూబ్లీహిల్స్ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్‌రెడ్డి తెలిపారు. శాసనసభ ఎన్నికల కోడ్ సమయానికి హరీశ్‌రావు కార్యాలయానికి దాదాపు 250కుపైగా సీఎంఆర్ఎఫ్ చెక్కులు వచ్చాయి. వీటిని తిరిగి సీఎంఆర్ఎఫ్ కార్యాలయంలోనే అప్పగించాలని హరీశ్‌రావు సూచించినా.. నరేశ్‌కుమార్ పట్టించుకోలేదని పోలీసులు గుర్తించారు. 19 చెక్కులు డ్రా చేసుకొని.. సుమారు 200 చెక్కులు దహనం చేసినట్లు విచారణలో తేలింది. చెక్కులు తీసుకోవడానికి ముందుకు రాని వారిని లక్ష్యంగా చేసుకుని.. అదే పేర్లతో ఉండే నకిలీ వ్యక్తులను బ్యాంకులకు తీసుకెళ్లి నిందితులు మోసానికి పాల్పడ్డట్లు తెలుస్తోంది. నరేశ్‌తో మాకు సంబంధం లేదు: హరీశ్‌రావు కార్యాలయం నరేశ్‌కుమార్ అనే వ్యక్తితో తమకు ఎలాంటి సంబంధం లేదని హరీశ్‌రావు కార్యాలయం గురువారం ఓ ప్రకటనలో పేర్కొంది. "మంత్రిగా హరీశ్‌రావు పదవీకాలం పూర్తయిన తర్వాత నరేశ్ ఎలాంటి సమాచారం లేకుండా కొన్ని సీఎంఆర్ఎఫ్ చెక్కుల్ని తీసుకెళ్లినట్లు తెలిసింది. నరేశ్ మీద డిసెంబరు 17న నార్సింగి ఠాణాలో ఫిర్యాదు చేశాం. నరేశ్‌తో హరీశ్‌రావుకు, ఆయన కార్యాలయానికి ఎలాంటి సంబంధం లేదు" అని మాజీ మంత్రి కార్యాలయం తెలిపింది....

# పెళ్లి చేసుకున్న బర్రెలక్క

**-దగ్గరి బంధువు వెంకటేశ్‌తో మనువు**



**తరంగాలు**
నాగర్‌కర్నూలు: సోషల్ మీడియా, తెలంగాణ పాలిటిక్స్‌లో సెన్సేషన్ క్రియేట్ చేసిన బర్రెలక్క అలియాస్ శిరీష పెళ్లిపీటలెక్కింది. కుటుంబ సభ్యులు, బంధుమిత్రుల సమక్షంలో ఘనంగా వివాహం చేసుకుంది. నాగర్ కర్నూలు జిల్లా పెద్దకొత్తపల్లి మండల కేంద్రంలోని పీఎంఆర్ గార్డెన్‌లో తన సమీప బంధువైన వెంకటేష్‌ను వివాహం చేసుకుంది శిరీష. ఈ పెళ్లికి శిరీష బంధుమిత్రులు సహా, తెలుగు రాష్ట్రాల్లోని పలువురు ప్రముఖులు, ఎన్నికల సమయంలో ఆమె అండగా నిలిచిన విద్యార్థి నాయకులు, మేధావులు హాజరయ్యారు. శిరీష పెళ్లి వేడుకకు సంబంధించి పోటోలు, వీడియోలు సోషల్ మీడియా విపరీతంగా వైరల్ అవుతున్నాయి. నిరుద్యోగ సమస్యతో సతమతం అవుతూ.. ఉపాధి కోసం బర్రెలను కాయాల్సి వస్తోందంటూ సోషల్ మీడియాలో చేసిన ఒక్క పోస్టుతో శిరీష ఎంతో ఫేమస్ అయిన విషయం తెలిసిందే. అలా శిరీష కాస్తా బర్రెలక్కగా గుర్తింపు పొందింది. ఈ క్రమంలోనే తెలంగాణ వ్యాప్తంగా ఎంతో గుర్తింపు పొందిన బర్రెలక్క.. ఆ తరువాత జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కొల్లాపూర్ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసింది. ఆ సమయంలో ఆమెకు నిరుద్యోగ యువత, మేధావులు, ఇతర ప్రముఖులు సైతం సపోర్ట్ చేశారు. ఎన్నికల్లో ప్రచారం కోసం ÷నాన్షియల్‌గా కూడా అండగా నిలిచారు. అలా ఒంటరి పోరుతో అందరి దృష్టిని ఆకర్షించిన బర్రెలక్క.. ఇవాళ వివాహ బంధంతో జంటగా మారింది.

# బండి సంజయ్‌పై కేసు నమోదు

**-బెదిరింపులకు లొంగేది లేదన్న బండి**

**హైదరాబాద్ -తరంగాలు** : మేడిపల్లి పోలీస్ స్టేషన్‌లో బండి సంజయ్ పై కేసు నమోదైంది. చెంగిచర్లలో పిట్టల బస్తి బాధితులను పరామర్శించడానికి బండి సంజయ్, అతని అనుచరులు రాగా, పోలీసులకు, బీజేపీ నాయకులకు మధ్య వాగ్వాదం, తోపులాట చోటు చేసుకుంది. తోపులాటలో కింద పడిన నాచారం సీఐ నందిశ్వర్ రెడ్డికి గాయాలయ్యాయి. సీఐ ఫిర్యాదుతో బండి సంజరుతో పాటు మరో పది మందిపై 332, 353, 143, 149 ఐపీసీ 3, 4పీడీపీపీఏ సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. ఈ వ్యవహారంపై బండి సంజయ్ మండిపడ్డారు. ఇదేమనా పాక్‌లో ఉందా అని అన్నారు. కేసులకు బెదరింపులకు లొంగబోమని అన్నారు. ప్రజల పక్షాన పోరాడుతామని అన్నారు.

# న్యాయవాదుల లేఖ వెనక కాంగ్రెస్

**-మండిపడ్డ ప్రధాని మోదీ**



**తరంగాలు -న్యూఢిల్లీ,**
ఇతరులను వేధించడం, వారిపై కన్నెర్ర చేయడం కాంగ్రెస్ సంస్కృతి అని ప్రధాని మోడీ విమర్శించారు. దేశంలో న్యాయవ్యవస్థ సమగ్రతను దెబ్బతీసే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపిస్తూ 600 మందికి పైగా లాయర్లు సీజేఐ జస్టిస్ డీవై చంద్రచూడ్‌కు లేఖ రాసిన విషయం తెలిసిందే. రాజకీయ నేతలకు సంబంధించిన కేసుల్లో కోర్టు తీర్పులను ప్రభావితం చేసేందుకు కొన్ని స్వార్థమూకలు ఒత్తిడి వ్యూహాలను అమలుచేస్తున్నాయని అందులో ప్రస్తావించారు. ఈ వ్యవహారంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పందిస్తూ.. కాంగ్రెస్ వెనక ఉండి నడిపస్తోందిన మండిపడ్డారు. అయిదు దశాబ్దాల క్రితం వారే కేంద్రానికి కట్టుబడి ఉండే న్యాయవ్యవస్థ కోసం పిలుపునిచ్చారు. తమ స్వార్థ ప్రయోజనాల కోసం ఇతరుల నుంచి నిబద్ధతను కోరుకుంటారు. కానీ.. దేశంపై మాత్రం ఎటువంటి నిబద్ధతను చాటుకోరు. 140 కోట్ల మంది భారతీయులు వారిని ఎందుకు దూరం పెడుతున్నారో ఆశ్చర్యపోనవసరం లేదని ప్రధాని మోదీ ట్వీట్ చేశారు. రాజకీయ అజెండాతో స్వార్థ ప్రయోజనాలను ఆశించే కొన్ని గ్రూప్‌లు న్యాయవ్యవస్థపై ఒత్తిడి తీసుకొచ్చేందుకు యత్నిస్తున్నాయని మండిపడ్డారు. కోర్టులపై ప్రజల్లో విశ్వాసాన్ని తగ్గించేందుకు కీలక తీర్పులపై తప్పుడు కథనాలు సృష్టిస్తున్నాయన్నారు. వ్యక్తిగత, రాజకీయ కారణాలతో కోర్టు ప్రతిష్ఠను దెబ్బతీసే ఇలాంటి ప్రయత్నాలను అనుమతించ కూడదన్నారు. ఇలాంటి వాటిపై మౌనంగా ఉంటే.. హాని చేయాలనుకునేవారికి మరింత బలం ఇచ్చినట్లేనని అన్నారు. దీనిపై కఠిన చర్యలు తీసుకోవాలని సుప్రీంకోర్టును కోరుతున్నాం అని న్యాయవాదులు తమ లేఖలో కోరారు.

తరంగాలు
జాతీయ దిన పత్రిక
RNI . TELTEL / 2022 / 83463
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

# పలు మండలాలను కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

తరంగాలు/కేసముద్రం/
గురువారం నాడు, జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ త్రాగునీటి వనరులు, పదవ తరగతి పరీక్షలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పనితీరు, తాహసిల్దార్ కార్యాలయల పనితీరు తదితర అంశాలపై కేసముద్రం, ఇనుగుర్తి, నెల్లికుదురు, మండలలో ఆకస్మిక పర్యటనలు చేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ప్రజలకు త్రాగునీటి ఎద్దడి లేకుండా గ్రామాలు, పట్టణాల్లో త్రాగునీటి వనరులను ఉపయోగించుకొని ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని అన్నారు, కేసముద్రం జడ్పీఎస్ఎస్, కోమటిపల్లి, హైస్కూల్లో జరుగుతున్న పదవ తరగతి పరీక్షల సరళిని పరిశీలించారు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు కేసముద్రం, ఇనుగుర్తి, నెల్లికుదురు, ఆకస్మికంగా తనిఖీ చేశారు, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా క్షేత్రస్థాయిలో వైద్య ఆరోగ్యశాఖ సేవలు అందించాలని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో వైద్య సిబ్బంది నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందించాలని అన్నారు, నెల్లికుదురు కేజీబీవీ, నీ సందర్శించి విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యాబోధనలు అందించేందుకు సౌకర్యాలు కల్పించాలని సంబంధిత



అధ్యాపకులను ఆదేశించారు, తాహసిల్దార్ కేసముద్రం, నెల్లికుదురు, ఇనుగుర్తి, కార్యాలయాలను సందర్శించి ప్రజలకు సత్వర సేవలు అందించాలని రికార్డులు పక్కాగా నిర్వహించాలని ఆదేశించారు, రానున్న వేసవికాలం నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా ప్రజలకు త్రాగునీరు అందించేందుకు జిల్లా యంత్రాంగం ప్రత్యేక చర్యలు తీసుకుందని, ఆయన తెలిపారు, ఈ తనిఖీల్లో జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు, డిపిఓ హరిప్రసాద్, కేసముద్రం తహసీల్దార్ దామోదర్, నెల్లికుదురు తహసిల్దార్ రాజు, సంబంధిత అధికారులు ఉన్నారు, అనంతరం జిల్లా కలెక్టరేట్ ప్రధాన సమావేశం మందిరంలో సమ్మర్ యాక్షన్ ప్లాన్ పై జిల్లా పంచాయతీ రాజ్, గ్రామీణ నీటి సరఫరా శాఖ, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, అసిస్టెంట్ ఇంజనీర్స్, మండల ప్రత్యేక అధికారులతో త్రాగునీరు పై సమీక్ష సమావేశం నిర్వహించారు, ఈ సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, డిపిఓ హరిప్రసాద్, జెడ్పి సీఈవో రమాదేవి, ఈఈ మిషన్ భగీరథ ఇంట్రా, గ్రీడ్ కృష్ణారెడ్డి, సురేందర్, జిల్లా అధికారులు డీఈ, ఏఈలు తదితరులు పాల్గొన్నారు.



# బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే యశస్విని ఝాన్సి రెడ్డి పరామర్శ

తరంగాలు ప్రతినిధి:రాయపర్తి
మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉడత రాజు తండ్రి ఉడుత ఐలయ్య ఇటీవల మృతి చెందాడు.విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే యశస్వి రెడ్డి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆమ్యా నాయక్ ఇటీవల అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే వారి ఇంటికి వెళ్లి యోగక్షేమాలు తెలుసుకొని ఆరోగ్య రీత్యా తగు సూచనలు చేశారు.ఎమ్మెల్యే వెంట మండల అధ్యక్ష కార్యదర్శులు, పార్టీ ముఖ్యనాయకులు, యూత్ నాయకులు, తదితరులు, ఉన్నారు.



# ఫోన్ ట్యాపింగ్‌లో తవ్వేకొద్దీ అక్రమాలు

(మొదటి తరువాయి)
ఒక్కోటి వెలుగు చూస్తున్నాయి. రాష్ట్రాన్ని అప్పులకుప్పగా చేయడమే గాకుండా, అవినీతి అక్రమాలకు పాల్పడ్డ నేతగా కెసిఆర్ చరిత్ర సృష్టించారు. ఇందుకు మూల్యం చెల్లించుకున్నారు. ఇంకా చెల్లించుకోబోతున్నారు. ఫోన్ ట్యాపింగ్‌లో ఇప్పటికే దర్యాప్తులో కీలక విషయాలను రాబట్టిన ఉన్నతాధికారులు మరింత వేగం పెంచారు. ఈ కేసులో మరో ఇద్దర్ని.. పోలీసులు అదుపులోనికి తీసుకున్నారు. బంజారాహిల్స్ పోలిస్ స్టేషన్‌లో ఆ ఇద్దర్నీ పోలీసు అధికారులు విచారిస్తున్నారు. కాగా ఈ ఇద్దరు కూడా పోలీసు అధికారులే కావడం గమనార్హం. ఆ ఇద్దరు అధికారులను అదుపులోనికి తీసుకున్న పోలీసులు.. లోతుగా విచారణ చేపడుతు న్నారు. ముఖ్యంగా.. ఈ కేసులో నిందితుడైన ప్రణీత్‌రావుతో ఉన్న సంబంధాలపై దర్యాప్తు బృందం ఆరా తీస్తోంది. విచారించిన తరవాత ఆ ఇద్దరు అధికారులను అరెస్ట్ చేసే అవకాశాలు మెండుగా ఉన్నాయి. కాగా.. ప్రణీత్‌కు సహకరించిన ప్రతి ఒక్కర్నీ విచారించాలని దర్యాప్తు బృందం యోచిస్తున్నట్లుగా తెలుస్తోంది. మరోవైపు.. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై అధికార కాంగ్రెస్, ప్రతిపక్షాల మధ్య తీవ్ర స్థాయిలోనే మాటల యుద్ధం జరుగుతోంది. ట్యాపింగ్ వ్యవహారంలో వీరు కూడా కీలక పాత్రధారులు అని తెలుస్తోంది. ఎస్ఐబీ కేంద్రంగా సాగిన ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం పక్క రాష్ట్రాలను కూడా తాకినట్లు దర్యాప్తు అధికా రులు గుర్తించారు. మరోవైపు.. ఫోన్ ట్యాపింగ్ కేసులో బాధితులు ఒక్కొక్కరుగా బయటకు వస్తున్నారు.ఇప్పటికే మాజీ బిజెపి ఎమ్మెల్యే డిజిపికి ఫిర్యాదు చేశారు. తానే మొదటి బాధితుడినని అన్నారు. కెసిఆర్,కెటిఆర్, హరీష్ రావులపై విచారణ కోరారు. ఇకపోతే ఇది వ్యాపారవర్గాలను బెదరించి సొమ్ము చేసుకోవడానికి కూడా ఉపయోగించారు. సినిమాల్లో జరిగినట్లుగానే ఇదంతా జరగడం ఆశ్యరకరంగా ఉంది. రియల్ ఎస్టేట్ పరంగా కీలకమైన జోన్లు కావడంతో.. ప్రభుత్వ పెద్దలు చెప్పినట్లు భూదందాలు, సెటిల్‌మెంట్లు చేసి, విధేయతను చాటుకున్నారని సమాచారం. సదరు డీసీపీ గత ప్రభుత్వ పెద్దలకు సమీప బంధువు కావడంతో.. సీపీ స్థాయి అధికారి కూడా ఆయన చర్యలను పెద్దగా పట్టించుకునే వారు కాదని భావిస్తున్నారు. ఎస్ఐబీలో సేవలందించిన 15 మంది అధికారులు, సిబ్బందికి ఈ కేసుతో సంబంధాలున్నట్లు దర్యాప్తు అధికారులు గుర్తించారు. వీరంతా ఏళ్ల తరబడి ఇంటెలిజెన్స్‌లో పాతుకు పోయినట్లు తెలుస్తోంది. కొందరైతే ఎస్పీ,డీఎస్పీ స్థాయిలో పదవీ విరమణ చేసినా..ఓఎస్డీలుగా కొనసాగారు.

స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్రాంచ్(ఎస్ఐబీ) కేంద్రంగా సాగిన ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం ఇప్పుడు శివారు కమిషనరేట్‌నూ తాకిన సంగతి తెలిసిందే.ఇప్పటికే హైదరాబాద్ టాస్క్‌ఫోర్స్ డీసీపీగా పనిచేసిన రాధాకిషన్ రావు పేరు వెలుగులోకి రాగా.. తాజాగా శివారు కమిషనరేట్‌లో టాస్క్‌ఫోర్స్ మాదిరి విభాగానికి(ఎస్‌వోటీ) ఇన్‌చార్జిగా వ్యవహరించిన డీసీపీ పాత్రను దర్యాప్తు అధికారులు గుర్తించారు. నాన్-క్యాడర్ అధికారే అయినా..ఆయన ఆ కమిషనరేట్‌లో రియల్ ఎస్టేట్ పరంగా అత్యంత కీలకమైన దాదాపు అన్ని జోన్లకు డీసీపీగా పనిచేసినట్లు సమాచారం. సదరు అధికారి తన టీమ్‌తో కలిసి రూ.కోట్లలో అక్రమ వసూళ్లకు పాల్పడినట్లు పంజాగుట్ట పోలీసులు అనుమానిస్తున్నారు. స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్యూరో కార్యాలయం కేంద్రంగా సాగిన అక్రమఫోన్ ట్యాపింగ్‌కు సంబంధించిన కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. దీనికి ఇండియన్ టెలిగ్రాఫ్ యాక్ట్ (ఐటీఏ)ను కూడా జత చేస్తూ ఉన్నతాధికారులు నిర్ణయం తీసుకున్నారు. పంజగుట్ట పోలీస్ స్టేషన్‌లో ఈ కేసు నమోదైనప్పుడు, ప్రణీత్ రావు, భుజంగరావు, తిరుపతన్నల అరెస్టు సమయంలో ఈ చట్టంలోని సెక్షన్ల మేరకు ఆరోపణలు లేవు. తాజాగా ఈ చట్టాన్ని జోడించిన అధికారులు ఈ మేరకు నాంపల్లి కోర్టుకు మెమో ద్వారా సమాచారమిచ్చారు. మరోపక్క ఈ కేసులో నిందితులపై నేరం నిరూపించ డానికి అవసరమైన చర్యలను సిట్ అధికారులు తీసుకుంటున్నారు. అందులో భాగంగా ఎస్ఐబీలో ఎలక్ట్రీషియన్‌గా పని చేసిన టీఎస్ఎస్‌పీ కానిస్టేబుల్‌ను సాక్షిగా చేర్చారు. ట్యాపింగ్‌పై ఎస్ఐబీ అదనపు ఎస్పీ డి.రమేష్ ఫిర్యాదు మేరకు పంజగుట్ట పోలీస్‌స్టేషన్‌లో ప్రణీత్ రావు, ఇతరులపై ఈ నెల 10న కేసు నమోదైంది. దీనికి సంబంధించిన ప్రాథమిక సమాచార నివేదికలో పోలీసులు మూడు చట్టాల్లోని తొమ్మిది సెక్షన్ల కింద ఆరోపణలు చేశారు. ఐపీసీ, పీడీపీపీ, ఐటీ చట్టాల్లోని సెక్షన్లు చేర్చారు. కాగా ఈ నెల 13న ప్రణీత్ అరెస్టు తర్వాత కోర్టులో రిమాండ్ కేసు డైరీని సమర్పించిన అధికారులు.. ఇందులో ఓ సెక్షన్ తగ్గించి ఎనిమిదింటి కిందే ఆరోపణలు చేశారు. ఎస్ఐబీని చాలాకాలం పాటు పదవీ విరమణ పొంది ఓఎస్డీలుగా పనిచేస్తున్న వాళ్లే నడిపినట్లు తెలిసింది. ఇలాంటి దాదాపు 15 మంది అధికారులను ఆధారంగా చేసుకుని కథ నడిపినట్లు సమాచారం. ఓ మాజీ డీఐజీ, ముగ్గురు మాజీ ఎస్పీలు, ఐదుగురు అదనపు ఎస్పీలు ఇందులో కీలకంగా పనిచేశారని తెలుస్తోంది. అయితే ప్రభుత్వం మారిన తరవాత ప్రభాకర్‌రావుతో పాటే వీళ్లు కూడా రాజీనామా చేసి వెళ్లిపోయారు. సాధారణంగా ఎస్ఐబీ లాంటి సున్నిత విభాగాల్లో మాజీ అధికారులను, ప్రైవేట్ వ్యక్తులను కీలక స్థానాల్లో ఉంచరని, అయితే ప్రభాకర్‌రావు స్వయంగా ఓఎస్డీ కావడంతో ఎస్ఐబీలో ఓఎస్డీలతో పాటు ప్రైవేట్ వ్యక్తుల రాజ్యం నడిచిందని ఓ అధికారి వ్యాఖ్యానించారు. మరోపక్క ప్రణీత్‌రావుకు ట్యాపింగ్ వ్యవహారంలో ఐదుగురు ఇన్‌స్పెక్టర్లు సహకరించినట్లు సిట్ తేల్చింది.

## ట్యాపింగ్ వ్యవహారంలో దర్యాప్తు ముమ్మరం

**-త్వరలో డీజీపీ, అదనపు డీజీపీ స్థాయి అధికారులకు నోట**

ఫోన్ ట్యాపింగ్ వ్యవహారానికి సంబంధించి సిట్ అధికారులు త్వరలో డీజీపీ, అదనపు డీజీపీ స్థాయి అధికారులకు నోటీసులు జారీ చేయనున్నట్లు తెలిసింది. ఇంటెలిజెన్స్ చీఫ్ ప్రధాన కార్యాలయం లక్డీకాపూల్‌లో ఉన్నప్ప టికీ... గ్రీన్‌ల్యాండ్స్‌లోని ఎస్ఐబీ కార్యాలయంలో కూడా ఆయనకు ఓ ఛాంబర్ ఉంది. గడిచిన కొన్నేళ్లుగా నిఘా విభాగాధిపతి అక్కడకు రాక పోవడంతో ప్రణీత్ రావు ఈ ఛాంబర్‌తో పాటు పక్కన ఉన్న రూమ్‌ను తన అక్రమ ట్యాపింగ్ వ్యవహారాల కోసం వార్‌రూమ్‌గా వినియోగించుకున్నట్లు తేలింది. ఆ చాంబర్ ఇతరులు విని యోగించాలంటే కచ్చితంగా నిఘా విభాగాధిపతి, డీజీపీ అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది. కాబట్టి అప్పట్లో ఏ కారణం చెప్పి ఈ అనుమతి తీసుకు న్నారు? ట్యాపింగ్ వ్యవహారాలు తెలిసే అను మతి ఇచ్చారా? లాంటి సందేహాలు నివృత్తి చేసుకోవడానికి గాను వీరికి నోటీసులు ఇవ్వనున్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలో ప్రణీత్‌రావు, భుజంగరావు, తిరుపతన్నల కస్టడీ పిటిషన్లతో పాటు ఈచట్టాన్ని జోడిస్తూ మెమోను కూడా అధికారులు కోర్టులో దాఖలుచేశారు. హార్డ్‌డిస్క్‌ల విధ్వంసంలో ప్రణీత్‌రావుతో కలిసి పాల్గొన్న హెడ్ కానిస్టేబుల్ కైతోజు కృష్ణను ఈ కేసులో సాక్షిగా చేర్చారు. నాటి ఎస్ఐబీ చీఫ్ టి.ప్రభాకర్‌రావు ఆదేశాల మేరకు ప్రణీత్‌రావు గత ఏడాది డిసెంబర్ 4న అర్ధరాత్రి కృష్ణతో కలిసే ఎస్ఐబీ కార్యాలయంలోకి వెళ్లాడు. అక్కడ తాను ఏర్పాటు చేసుకున్న వార్ రూమ్‌తో పాటు అధికారిక ట్యాపింగ్‌లు జరిగే లాగర్ రూమ్ దగ్గర సీసీ కెమెరాలను కృష్ణ ద్వారా ఆఫ్ చేయించాడు. అతని సహాయంతో వార్ రూమ్‌లోని 17 కంప్యూటర్లలో ఉన్న వాటితో పాటు విడిగా భద్రపరిచిన 50 హార్డ్ డిస్క్‌ల్నీ ఎలక్ట్రిక్ కట్టర్ వినియోగించి ధ్వంసం చేశాడు. ఈ కారణంగానే సిట్ అధికారులు కృష్ణను సాక్షిగా చేర్చారు. త్వరలో ఇతడితో న్యాయస్థానంలో స్టేట్‌మెంట్ రికార్డు చేయించాలని నిర్ణయించారు. ఇప్పటికే సిట్ కృష్ణ వాంగ్మూలం నమోదు చేయగా.. భవిష్యత్తులో అతను సాక్ష్యం చెప్పకుండా ఎదురుతిరిగే అవకాశం లేకుండా ఈ చర్య తీసుకోనున్నారు.

## ఫోన్ ట్యాపింగ్‌లో మరో ఇద్దరు అరెస్ట్

**-రాధాకిషన్, గట్టు మల్లులను విచారిస్తున్న పోలీసులు**

తెలంగాణలో పెను సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో తవ్వే కొద్దీ సంచలన విషయాలు బయటికొస్తున్నాయి. ఇప్పటికే దర్యాప్తులో కీలక విషయాలను రాబట్టిన ఉన్నతాధికారులు మరింత వేగం పెంచారు. ఈ కేసులో మరో ఇద్దర్ని.. పోలీసులు అదుపులోనికి తీసుకున్నారు. బంజారాహిల్స్ పోలిస్ స్టేషన్‌లో ఆ ఇద్దర్నీ పోలీసు అధికారులు విచారిస్తున్నారు. రాధాకిషన్, గట్టు మల్లులను విచారిస్తున్నారు. వీరు ప్రభాకర్ రావు ఆదేశాల మేరకు ట్యాపింగ్ చేశారని గుర్తించారు. ఈ ఇద్దరు కూడా పోలీసు అధికారులే కావడం గమనార్హం. బుధవారం రాత్రి అధికారులను అదుపులోనికి తీసుకున్న పోలీసులు.. లోతుగా విచారణ చేపడుతున్నారు. ముఖ్యంగా.. ఈ కేసులో నిందితుడైన ప్రణీత్‌రావుతో ఉన్న సంబంధాలపై దర్యాప్తు బృందం ఆరా తీస్తోంది. ఇవాళ అంతా విచారించి.. ఆ ఇద్దరు అధికారులను అరెస్ట్ చేసే అవకాశాలు మెండుగా ఉన్నాయి. కాగా.. ప్రణీత్‌కు సహకరించిన ప్రతి ఒక్కర్నీ విచారించాలని దర్యాప్తు బృందం యోచిస్తున్నట్లుగా తెలుస్తోంది. మరోవైపు.. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై అధికార కాంగ్రెస్, ప్రతిపక్షాల మధ్య తీవ్ర స్థాయిలోనే మాటల యుద్ధం జరుగుతోంది. స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్రాంచ్(ఎస్ఐబీ) కేంద్రంగా సాగిన ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం ఇప్పుడు శివారు కమిషనరేట్‌నూ తాకిన సంగతి తెలిసిందే. ఇప్పటికే హైదరాబాద్ టాస్క్‌ఫోర్స్ డీసీపీగా పనిచేసిన రాధాకిషన్‌రావు పేరు వెలుగులోకి రాగా.. తాజాగా శివారు కమిషనరేట్‌లో టాస్క్‌ఫోర్స్ మాదిరి విభాగానికి(ఎస్‌వోటీ) ఇన్‌చార్జిగా వ్యవహరించిన డీసీపీ పాత్రను దర్యాప్తు అధికారులు గుర్తించారు. నాన్-క్యాడర్ అధికారే అయినా.. ఆయన ఆ కమిషనరేట్‌లో రియల్ ఎస్టేట్ పరంగా అత్యంత కీలకమైన దాదాపు అన్ని జోన్లకు డీసీపీగా పనిచేసినట్లు సమాచారం. సదరు అధికారి తన టీమ్‌తో కలిసి రూ.కోట్లలో అక్రమ వసూళ్లకు పాల్పడినట్లు పంజాగుట్ట పోలీసులు అనుమానిస్తున్నారు. రియల్ ఎస్టేట్ పరంగా కీలకమైన జోన్లు కావడంతో.. ప్రభుత్వ పెద్దలు చెప్పినట్లు భూదందాలు, సెటిల్‌మెంట్లు చేసి, విధేయతను చాటుకున్నారని సమాచారం. సదరు డీసీపీ గత ప్రభుత్వ పెద్దలకు సమీప బంధువు కావడంతో.. సీపీ స్థాయి అధికారి కూడా ఆయన చర్యలను పెద్దగా పట్టించుకునేవారు కాదని భావిస్తున్నారు. ఎస్ఐబీలో సేవలందించిన 15 మంది అధికారులు, సిబ్బందికి ఈ కేసుతో సంబంధాలున్నట్లు దర్యాప్తు అధికారులు గుర్తించారు. వీరంతా ఏళ్ల తరబడి ఇంటెలిజెన్స్‌లో పాతుకుపోయినట్లు తెలుస్తోంది. కొందరైతే ఎస్పీ, డీఎస్పీ స్థాయిలో పదవీ విరమణ చేసినా.. ఓఎస్డీలుగా కొనసాగారు. ట్యాపింగ్ వ్యవహారంలో వీరు కూడా కీలక పాత్రధారులు అని తెలుస్తోంది. ఎస్ఐబీ కేంద్రంగా సాగిన ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం పక్క రాష్ట్రాలను కూడా తాకినట్లు దర్యాప్తు అధికారులు గుర్తించారు. మరోవైపు.. ఫోన్ ట్యాపింగ్ కేసులో బాధితులు ఒక్కొక్కరుగా బయటకు వస్తున్నారు.

## ఫోన్ ట్యాపింగ్‌పై సిబిఐ విచారణ

**-ప్రభుత్వం వెంటనే ప్రకటించాలి**
**-అధికారం పోయినా బుద్ధిరాని బిఆర్ఎస్ నేతలు**
**-బిజెపి ఎంపి లక్ష్మణ్ డిమాండ్**

అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు భారాసను ఓడించి శిక్ష విధించినా ఆ పార్టీ నేతలు అహంకారాన్ని వీడటం లేదని భాజపా ఎంపీ లక్ష్మణ్ విమర్శించారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. నియంతృత్వాన్ని పాటించే వాళ్లు నీడను కూడా నమ్మరన్నారు. కేసీఆర్ కూడా ఎవరినీ నమ్మలేదని.. అందుకే రాజకీయ, మీడియా ప్రముఖులపై ఫోన్ ట్యాపింగ్ చేయించారని ఆరోపించారు. కేంద్ర హోం శాఖ అనుమతి లేకుండా ఫోన్ ట్యాపింగ్ చేశారు. రాష్ట్రంలో ప్రభుత్వం మారడంతో హార్డ్ డిస్కులు, సమాచారాన్ని ధ్వంసం చేశారు. రెండో, మూడో ఫోన్ ట్యాపింగ్‌లు జరిగితే జరగవచ్చని కేటీఆర్ అంటున్నారు. దీనికి మూల కారకులు కేసీఆర్, కేటీఆర్ అని ఆరోపించారు. సీఎం రేవంత్‌రెడ్డి స్పందించి దీనిపై సీబీఐ విచారణ చేయించాలన్నారు. మద్యం కుంభకోణంలో కవిత పాత్ర ఉంది. ఫోన్ ట్యాపింగ్, కాళేశ్వరం ప్రాజెక్టు అవకతవకల్లో ఆ కుటుంబానికి ప్రమేయం ఉందన్నారు. తెలంగాణ సంపదను దోచకున్న వారికి శిక్ష పడాలని ప్రజలు కోరుకుంటున్నారు. సీఎంగా ఉన్నప్పుడు కేసీఆర్ ఫామ్ హౌస్ నుంచి కదలలేదు. సచివాలయానికి ఒక్కసారి కూడా వెళ్లలేదు. గత ప్రభుత్వంలో ప్రతి పథకంలో స్కామ్‌లు చేశారు.. కమీషన్లు తీసుకున్నారు. ప్రశ్నించే వారిని బెదిరింపులకు గురిచేశారు. నియంతృత్వ పోకడలతో పాలన సాగించారని లక్ష్మణ్ మండిపడ్డారు. కక్ష సాధింపులో భాగంగా పలువురిపై ఫోన్ ట్యాపింగ్ చేశారు. అసెంబ్లీ, ఉప ఎన్నికల సమయంలో రాజకీయంగా లబ్ధి పొందేందుకు ప్రయత్నించారు. ఈ కుంభకోణంలో కొంత మంది పోలీసు అధికారులు ఏ రకంగా అక్రమార్జనకు పాల్పడ్డారో ఒక్కొక్కటిగా బయటపడుతున్నాయి. కేసీఆర్ ప్రభుత్వం పౌరుల వ్యక్తిగత స్వేచ్ఛకు భంగం కలిగించింది. ఇది తీవ్రమైన నేరం అని లక్ష్మణ్ ఆరోపించారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం తెలంగాణ రాజకీయాల్లో దుమారం రేపుతోంది. ఈ తరుణంలో పార్టీల మధ్య మాటల తూటాలు పేలుతున్నాయి. ఈ తరుణంలో ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపించాలని బీజేపీ ఎంపీ డాక్టర్ లక్ష్మణ్ డిమాండ్ చేశారు.. కేటీఆర్ మాటలను బట్టి.. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారాన్ని బహిరంగంగానే ఒప్పుకున్నారని గుర్తు చేశారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ ఒక్కటేనని విమర్శించారు. ఈ రెండు పార్టీల పాలనతో తెలంగాణ ప్రజలు విసిగిపోయారని డాక్టర్ లక్ష్మణ్ విమర్శించారు. పోలీసులేమో నేతలు చెప్తే ఫోన్ ట్యాపింగ్ చేశామని అంటున్నారని.. కెటిఆర్ ఒక్కరిద్దరి ఫోన్లు ట్యాప్ అయ్యి ఉండొచ్చు అని మాట్లాడుతున్నారన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన గ్యారంటీలు అమలు చేయకుండా.. వాటి నుంచి ప్రజల దృష్టి మళ్లించేందుకు ఇటువంటివి వాటిని తెర మీదకి తెస్తున్నారనే అనుమానం కల్గుతుందన్నారు. బీఆర్ఎస్ అవినీతి ఎక్కడ బయట పడతాది అనే అభద్రత భావంతో కేటీఆర్ ఇష్టం వచ్చినట్టు మాట్లాడుతున్నారన్నారు. ఉప ఎన్నిక ల సమయంలో ప్రతిపక్ష నేతల ఫోన్లు ట్యాప్ చేసారంటూ ఆరోపించారు. ఫోన్ ట్యాపింగ్ కి మూల కారణం కేసిఆర్ అని కాంగ్రెస్ చెప్తుందని.. దీని వెనకాల ఉన్న వారందరూ బయటికి రావాలంటే ఈ కేసును సీబీఐకి అప్పజెప్పాలని డిమాండ్ చేశారు. ఫోన్ ట్యాపింగ్ కేసును సీబీఐ ఎంక్వయిరీకి అప్పజెప్పి రేవంత్ లీకువీరుడు కాదు గ్రీకువీరుడు అని నిరూపించుకోవాలన్నారు..




# అమెజాన్‌లోకి మస్తు షేడ్స్ ఉన్నాయ్ రా..!'

టాలీవుడ్ ప్రముఖ కమెడియన్ అభినవ్ గోమఠం గురించి ప్రత్యేక పరిచయం అక్కర్లేదు. మళ్లీరావా చిత్రంతో టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చి 'ఈ నగరానికి ఏమైంది', 'మీకు మాత్రమే చెప్తా', 'ఇచ్చట వాహనములు నిలపరాదు' సినిమాలతో మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు. ఇక ఈ సినిమాలు ఇచ్చిన జోష్‌తో ప్రస్తుతం వరుస సినిమాలను లైన్‌లో పెడుతున్నాడు. అయితే అభినవ్ గోమఠం తాజాగా నటించిన కామెడీ ఎంటర్‌టైనర్ 'మస్తు షేడ్స్ ఉన్నాయ్ రా..!' ఈ సినిమాకు తిరుపతి రావు దర్శకత్వం వహించగా.. వైశాలి రాజ్, లావణ్య రెడ్డి కథనాయికలుగా నటించారు. ఈ చిత్రం ఫిబ్రవరి 23న విడుదలై మంచి విజయం అందుకుంది. అయితే ఈ సినిమా తాజాగా ఓటీటీ లాక్ చేసుకుంది. ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫామ్ అమెజాన్ ప్రైమ్ వీడియో వేదికగా మార్చి 29 నుంచి ఇది స్ట్రీమింగ్ కానుంది. ఈ విషయాన్ని మేకర్స్ సోషల్ మీడియా వేదికగా ప్రకటించారు. ఈ సినిమా కథ విషయానికి వస్తే.. గోదావరి ప్రాంతంలో ఉన్న ఒక చిన్న పలెటూళ్లో మనోహర్ (అభినవ్ గోమఠం) అనే వ్యక్తి గొప్ప పెయింటర్ అవ్వాలని.. అలాగే తన ఊరిలోనే దానిపై మంచి బిజినెస్ పెట్టి లైఫ్ లో సెటిల్ అవుదామని కలలు గంటూ ఉంటాడు. ఈ క్రమంలో పరిచయమైన ఉమాదేవి తన కి ఎలా సహాయపడింది. మధ్యలో వీళ్ళ లవ్ ట్రాక్ ఏంటి? అసలు మనోహర్‌కు తాను కలలు గన్న జీవితం దొరుకుతుందా లేదా అనేది తెలియాలంటే ఈ సినిమా చూడాల్సిందే. కాసుల క్రియేటివ్ వర్క్స్ బ్యానర్‌పై వంశీ నందిపాటి సమర్పణలో ఆరేం రెడ్డి, ప్రశాంత్, భవాని కాసుల ఈ సినిమాను నిర్మించారు.



# ఇంకొన్నినెలలు కాస్తా ఓపిక పట్టండి
## రామ్‌చరణ్ గేమ్ ఛేంజర్‌పై దిల్‌రాజు

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ పుట్టినరోజును హైదరాబాద్‌లో ఫ్యాన్స్ గ్రాండ్‌గా సెలబ్రేట్ చేశారు. ఈ వేడుకకు సినీ పరిశ్రమకు చెందిన ఎందరో సెలబ్రిటీలు హాజరై, రామ్ చరణ్ గొప్పతనాన్ని చెప్పుకొచ్చారు. ఈ వేడుకకు ప్రస్తుతం రామ్ చరణ్‌తో 'గేమ్ చేంజర్' సినిమా నిర్మిస్తోన్న నిర్మాత దిల్ రాజు కూడా హాజరయ్యారు. 'ఆర్ఆర్ఆర్' తర్వాత రామ్ చరణ్ చేస్తున్న చిత్రం కావడంతో.. 'గేమ్ చేంజర్' సినిమాపై ప్రత్యేక శ్రద్ధ పెడుతున్నామని, అందుకే సినిమా ఆలస్యం అవుతుందని దిల్ రాజు ఈ కార్యక్రమంలో వెల్లడించారు. ఇంకా మెగా ఫ్యాన్స్ ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ.. 'మీ ఓపికకు పరీక్ష పెడుతున్నాం. ఇంకొంత కాలం ఓపిక పట్టాల్సిందే. ఒక తుపాను వచ్చే ముందు ప్రశాంతమైన వాతావరణం ఎలా ఉంటుందో.. అలా కాస్త సైలెంట్‌గా ఉండక తప్పదు. ఎందుకంటే, రామ్ చరణ్ ఇప్పుడు మెగా పవర్‌స్టార్ కాదు.. గ్లోబల్ స్టార్. 'ఆర్ఆర్ఆర్' తర్వాత చరణ్ నుండి వస్తున్న సినిమా కాబట్టి.. ఆ స్థాయిని మించేలా 'గేమ్ చేంజర్'ని శంకర్ తీర్చిదిద్దుతున్నారు. మరో రెండు నెలల్లో షూటింగ్ అంతా పూర్తవుతుంది. ఆ తర్వాత ఐదు నెలల్లో సినిమాను రిలీజ్‌కు తీసుకొస్తాం. చరణ్ బర్త్‌డే స్పెషల్‌గా 'జరగండి జరగండి' పాటని విడుదల చేశాం. ఈ సాంగ్‌లో చూసింది చాలా తక్కువ. అంతా దాచిపెట్టాం. థియేటర్లలో ఈ పాట చూసి ప్రేక్షకులు తప్పకుండా డ్యాన్స్ చేస్తారు. ఇంకొన్ని నెలలు కాస్త నన్ను తిట్టుకోకుండా ఓపిక పట్టండి. 'దిల్ మామా.. మాకొక అప్‌డేట్ ఇవ్వు' అంటూ మీరు పెట్టే కామెంట్స్ అన్ని చూస్తూనే ఉన్నా. ల్ రాజు చెప్పుకొచ్చారు.

# నేడు టిల్లు స్క్వేర్ విడుదల

## అనుపమ గ్లామర్ డోస్ పెంచడంతో ఉత్కంఠ




అందరి చూపులు ఇప్పుడు అనుపమ పరమేశ్వరన్ పైనే వున్నాయి. ఆమె నటించిన 'టిల్లు స్క్వేర్' సినిమా శుక్రవారం విడుదలవుతోంది. ఈమధ్యకాలంలో అనుపమకు పెద్ద బ్రేక్ అయితే ఏమీ రాలేదు, అలాగే పెద్ద సినిమాల ఆఫర్స్ కూడా లేవు. అనుపమ మంచి ప్రతిభ కల నటి, తెలుగులో తన గొంతుకు తనే డబ్బింగ్ చెప్పుకునే నటీమణుల్లో అనుపమ ముందుంటారు. ఈ 'టిల్లు స్క్వేర్' లో సిద్ధు జొన్నలగడ్డ పక్కన కథానాయికగా నటించింది. ఇంతకు ముందు సిద్ధు నటించిన 'డీజే టిల్లు' పెద్ద విజయం సాధించటం, ఆ సినిమాకి ఇది సీక్వెల్ గా రావటం, ఈ సినిమాకి లాభదాయకం అని అంటున్నారు. ఇక ఇంతవరకు అన్ని సినిమాలలో అనుపమ తన నటనతో ఎక్కువమంది ప్రేక్షకుల మనసులను గెలుచుకుంది. సామజిక మాధ్యమాల్లో కూడా ఆమెకి విశేషమైన పేరు వుంది, అందుకే ఆమెకి చాలా ఎక్కువమంది ఫాలోవర్స్ కూడా వున్నారు. ఇన్‌స్టాగ్రామ్ లో ఆమెకి 16 మిలియన్ ఫాలోవర్స్ వున్నారంటే మాటలు కాదు. అనుపమ గ్లామరస్ నటి కూడా, కానీ ఆమె ఎప్పుడూ పరిధి దాటకుండా ఇంతవరకు అన్ని సినిమాలలో కనిపించింది. మరి ఏమైందో ఏమో కానీ, 'టిల్లు స్క్వేర్' లో ఈ గ్లామర్ డోసు అనుపమ కావాలనే ఎక్కువ చేశారు అని అటు సామాజిక మాధ్యమాల్లో, ఇటు పరిశ్రమలో టాక్ నడుస్తోంది. విడుదలైన ఈ సినిమా ప్రచార వీడియోల్లో చూస్తే అందులో అనుపమ ఇంతకు ముందు చేసిన సినిమాలతో పోలిస్తే ఈ సినిమాలో గ్లామర్ డోసు బాగా పెంచినట్టు కనపడుతోంది. అయితే ఆమె అభిమానులు చాలామంది ఆమెని అలా చూసి బాగా హర్ట్ అయ్యారు అని ఆమె సామాజిక మాధ్యమాల్లో వాళు ృ పెట్టిన కామెంట్స్ చూస్తేనే అర్థం అయిపోతోంది. ఆమె ఎందుకు ఈ సినిమా చేసినట్టు, కేవలం తనకి పెద్ద ప్రాజెక్టులు రావటం లేదని ఈ సినిమా ఒప్పుకున్నారు అనే టాక్ కూడా ఒకటి పరిశ్రమలో నడుస్తోంది.కొన్ని రోజుల క్రితం 'టిల్లు స్క్వేర్' ప్రచారానికి అనుపమ వచ్చినప్పుడు ఆమెకి విశేష స్పందన వచ్చింది. అలాగే ఎక్కువమంది ఆమె ఈ ప్రచార చిత్రాలలో కన్పించిన ఆ ముద్దు సన్నివేశం, గ్లామర్ డోసు పెంచారా లాంటి వీటిపై ప్రశ్నలు అడిగారు. అదే సమావేశంలో ఆమె 'టిల్లు స్క్వేర్' సినిమా ప్రచారాలు ఇక మిస్ అవును, అన్నిటికీ వస్తాను అని చెప్పారు. కానీ ఆసక్తికరం ఏంటంటే నిన్న జరిగిన ఆ సినిమా ప్రీ విడుదల వేడుకకి ఆమె డుమ్మా కొట్టారు. మిస్ అయ్యారు

# పెండ్లి తర్వాత డ్రెస్సింగ్ స్టైల్‌పై ప్రశ్న
## రిపోర్టర్‌పై రకుల్ సెటైర్లు



వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్ సినిమాతో తెలుగులో సూపర్ బ్రేక్ అందుకుంది రకుల్ ప్రీత్ సింగ్ ఆ తర్వాత తారక్, రాంచరణ్, మహేశ్ బాబు, రవితేజ లాంటి స్టార్ హీరోలతో నటించి వన్ ఆఫ్ ది లీడింగ్ హీరోయిన్‌గా ఓ వెలుగు వెలిగింది. ఈ భామ ప్రస్తుతం హిందీ ప్రాజెక్టులపైనే ఎక్కువ ఫోకస్ పెట్టింది. రకుల్ రీసెంట్‌గా యాక్టర్ కమ్ ప్రొడ్యూసర్ జాకీభగ్నానీ (బాయ్ ఫ్రెండ్)తో వైవాహిక జీవితంలోకి అడుగుపెట్టిందని తెలిసిందే. ఈ ఇద్దరూ గోవాలో జరిగిన వెడ్డింగ్ ఈవెంట్‌తో ఒక్కటయ్యారు. అయితే ఓ రిపోర్టు అడిగిన ప్రశ్న రకుల్‌కు కోపం తెప్పించింది.ఇప్పుడు పెళ్లయింది కదా.. మరి బోల్డ్ డ్రెస్సింగ్‌తో సర్దుకుంటారా.. అని అడిగాడు. దీనికి రకుల్ ఏ మాత్రం తడబడకుండా తన డ్రెస్సింగ్ స్టైల్ పట్ల భర్త జాకీ భగ్నానీ చాలా కూల్‌గా ఉన్నాడని చెప్పింది. అంతేకాదు అత్తగారి వైపు నుంచి కూడా ఎలాంటి ఆంక్షలు పెట్టలేదని, తనకు నచ్చినట్టుగా ఉండే స్వేచ్ఛను కల్పించారని చెప్పింది. మీడియా ఎందుకని మేల్ యాక్టర్లను పెళ్లి తర్వాత ఇలాంటి ప్రశ్నలు అడగదని ప్రశ్నించి టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలుస్తోంది రకుల్. ఇంకేంటి మరి తాజా కామెంట్స్‌తో సెకండ్ ఇన్నింగ్స్ లో కూడా అభిమానుల కోసం మునుపటిలానే ప్రొఫెషనల్‌గా ముందుకెళ్తారని క్లారిటీ ఇచ్చేసినట్టే. రకుల్ ప్రీత్ సింగ్ ప్రస్తుతం శంకర్-కమల్ హాసన్‌ల భారీ పాన్ ఇండియా ప్రాజెక్టు ఇండియన్ 2లో వన్ ఆఫ్ ది ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. మరోవైపు హిందీలో ఓ సినిమా చేస్తోంది. ఈ రెండు సినిమాలు షూటింగ్ దశలో ఉన్నాయి

# నవీన్ పోలిశెట్టికి యాక్సిడెంట్
## బైక్ స్కిడ్ అయి పడిపోయినట్లు సమాచారం



హీరో నవీన్ పోలిశెట్టికి అమెరికాలో బైక్ యాక్సిడెంట్ అయినట్లుగా తెలుస్తోంది. ప్రస్తుతం తన తదుపరి సినిమా నిమిత్తం అమెరికాలో ఉన్న నవీన్ పోలిశెట్టి.. అక్కడ బైక్‌పై వెళుతుండగా.. బైక్ స్కిడ్ అవడంతో పడిపోయాడని, చేతికి బలమైన దెబ్బ తగిలినట్లుగా సమాచారం. ఆయనను రెండు నెలల పాటు విశ్రాంతి తీసుకోవాలని డాక్టర్స్ సూచించారని తెలుస్తోంది. అయితే ఈ యాక్సిడెంట్ జరిగి రెండు మూడు రోజులు అవుతున్నా.. ఇంత వరకు బయటికి రాలేదు. నవీన్ పోలిశెట్టి తన టీమ్‌కి ఈ విషయం తెలియ జేయడంతో.. అతనికి యాక్సిడెంట్ అయినట్లుగా వార్తలు బయటికి వచ్చాయి. ఈ యాక్సిడెంట్‌కి సంబంధించి నవీన్ పోలిశెట్టి మాత్రం ఎక్కడా స్పందించలేదు. 'ఏజెంట్ సాయి శ్రీనివాస ఆత్రేయ', 'జాతిరత్నాలు', 'మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి' సినిమాలతో నవీన్ పోలిశెట్టి హీరోగా మంచి గుర్తింపును సొంతం చేసుకున్నారు. ఎప్పుడూ నవ్వుతూ ఉంటూ.. తన చుట్టూ ఉన్నవారిని నవ్విస్తూ ఉండటం నవీన్ స్పెషాలిటీ. అందుకే ఆయనకు ప్రత్యేక ఫ్యాన్ ఫాలోయింగ్ ఏర్పడింది. సినిమాల విషయానికి వస్తే.. 'మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి' సినిమా తర్వాత నవీన్ పోలిశెట్టి రెండు సినిమాలకు సైన్ చేశారు. ఒకటి సితార ఎంటర్‌టైన్‌మెంట్స్‌లో కాగా, రెండోది ÷న్ స్క్రీన్స్ బ్యానర్‌లో ఉండనుంది. ప్రస్తుతం సితార బ్యానర్‌లో చేయాల్సిన సినిమాకు సంబంధించి స్క్రిప్ట్ వర్క్ పూర్తయిందని తెలుస్తోంది.

Printed,Published by,Owened by **GADDAM NAGARAJU &** Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad **RNI. NO TELTEL/2022/83463 &** Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
**EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com**